సత్యం, సమర్థత, విశ్వసనీయత
WWW.SAKSHYAM.COM
# సాక్ష్యం
తెలుగు దినపత్రిక
సంపుటి: 17 | సంచిక: 147
పేజీలు: 08 | వెల: రూ.2:00
హైదరాబాద్ | సోమవారం 25 మే 2026
Published from Hyderabad, Vijayawada.

## యురేనియం అప్పగించేందుకు ఇరాన్ సిద్ధం!

త్వరలోనే అధికారికంగా ప్రకటన వెలువడే చాన్స్

హర్మూజ్ జలసంధి తెరుస్తాం.. ఆంక్షలు ఎత్తివేయండి



అమెరికా–ఇరాన్ మధ్య ఉద్రిక్తతలను ముగించే దిశగా కీలక ముందడుగు పడినట్లు తెలుస్తోంది. ఎట్టకేలకు తమ వద్ద ఉన్న శుద్ధి చేసిన యురేనియంను వదులుకోవడానికి టెహ్రాన్ సూత్రప్రాయంగా అంగీకరించినట్లు తెలుస్తోంది. అయితే తమ ఓడరేవుల ముట్టడిని ఎత్తివేయడంతోపాటు విదేశాల్లో స్తంభింపజేసిన ఆస్తులను విడుదల చేయాలని ఇరాన్ డిమాండ్ చేస్తోంది. శాంతి ఒప్పందానికి మిగతా 3 లో..



## ప్రమాదంలో లక్షల మంది విద్యార్థుల భవిష్యత్

**ప్రధాని మోదీ మౌనంగా ఎందుకు ఉన్నారు?**
**నీట్ పేపర్ లీక్‌పై రాహుల్ గాంధీ విమర్శలు**

నీట్-యూజీ 2026 పేపర్ లీక్ వివాదంపై ప్రధానమంత్రి నరేంద్ర మోదీ మౌనం వహించడాన్ని కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ తీవ్రంగా మిగతా 2 లో..




## పేమెంట్ గేట్‌వే వ్యవస్థ బలోపేతం

సీబీఎస్ఈ సేవల్లో మార్పులు

సీబీఎస్ఈ ఫలితాల తర్వాత రీ-ఎవాల్యుయేషన్, పోస్ట్ ఎగ్జామ్ సేవల కోసం దరఖాస్తు చేసే సమయంలో విద్యార్థులు ఎదుర్కొంటున్న సాంకేతిక, చెల్లింపు సమస్యలపై కేంద్ర ప్రభుత్వం మిగతా 2 లో..



## నేటినుండి నుంచి 'రైతు గోస - బీజేపీ భరోసా' యాత్ర

రాష్ట్రంలోని వడ్ల కొనుగోలు కేంద్రాల వద్ద నేటి నుంచి 'రైతు గోస – బీజేపీ భరోసా' పేరిట ప్రత్యేక యాత్రను చేపట్టబోతున్నట్లు బీజేపీ ఎంపీ రఘునందన్ రావు వెల్లడించారు. ఈ యాత్రలో రాష్ట్రవ్యాప్తంగా ఉన్న కొనుగోలు కేంద్రాల వద్ద బీజేపీ మిగతా 2 లో..

# ఉక్కిరిబిక్కిరి

- రాష్ట్రంలో కొనసాగుతున్న ఎండల తీవ్రత
- అధిక ఉష్ణోగ్రతలతో ఉడుకుతున్న తెలంగాణ
- ప్రజలను ఉక్కిరిబిక్కిరి చేస్తోన్న వేడిగాలులు
- ఏపీలో 48.3 డిగ్రీల గరిష్ట ఉష్ణోగ్రత నమోదు
- తెలంగాణలో 46.5 డిగ్రీల గరిష్ట ఉష్ణోగ్రత!
- వడదెబ్బతో ఒక్కరోజే 76 మంది మృతి..
- జాగ్రత్తలు తీసుకోవాలంటున్న నిపుణులు

తెలుగు రాష్ట్రాల్లో భానుడి భగభగలు మరింత పెరగనున్నాయి. ఎండాకాలంలో అత్యంత తీవ్ర వేడి ఉండే రోహిణి కార్తె సోమవారం నుంచి ప్రారంభమైంది. జ్యోతిష్య శాస్త్రం ప్రకారం సూర్యుడు రోహిణి నక్షత్రంలోకి ప్రవేశించడంతో జూన్ 8 వరకు భరించలేని ఎండలు, ఉక్కపోత ఉండే అవకాశముందని చెబుతున్నారు. ఇప్పటికే ఏపీ, తెలంగాణలో పలుచోట్ల ఉష్ణోగ్రతలు 48 డిగ్రీలు దాటగా.. రోహిణి కార్తె ప్రభావంతో మరింత పెరిగే అవకాశముందని వాతావరణ శాఖ హెచ్చరించింది.

అధిక ఉష్ణోగ్రతలకు తెలంగాణ ఉడికిపోతోంది. పగలూ రాత్రి అనే తేడా లేకుండా వేడిగాలి ప్రజలను ఉక్కిరిబిక్కిరి చేస్తోంది. వాయువ్యదిశ గాలులు వీయడంతో తేమ శాతం తగ్గి ఉక్కపోత ఎక్కువగా ఉంటోందని హైదరాబాద్ వాతావరణ శాఖ చెబుతోంది. మరి కొన్నిరోజులు పాటు రాష్ట్రంలో అధిక ఉష్ణోగ్రతలు నమోదవుతాయని ప్రజలు ఎండలో ఉండకుండా జాగ్రత్తలు తీసుకోవాలంటున్నారు అధికారులు. ఆకాశం నుంచి నిప్పులు కురుస్తున్నట్లుగా ఉష్ణోగ్రతలు నమోదువుతుండటంతో జనం విలవిలలాడుతున్నారు. వడదెబ్బతో ఆదివారం నాడు ఏపీలో 18 మంది, తెలంగాణలో ఏకంగా 58 మంది మృతిచెందం విషాదాన్ని నింపుతోంది. ఆంధ్రప్రదేశ్‌లో అత్యధికంగా తూర్పుగోదావరి జిల్లా చిట్యాలలో ఏకంగా 48.3 డిగ్రీల గరిష్ట ఉష్ణోగ్రత నమోదైనట్లు రాష్ట్ర విపత్తుల నిర్వహణ సంస్థ అధికారికంగా వెల్లడించింది. దీనితో పాటు పల్నాడు జిల్లా పిడుగురాళ్ల, పశ్చిమగోదావరి జిల్లా తణుకుల్లో 48.1 డిగ్రీలు, మిగతా 2 లో..






# ధాన్యం కొనుగోలు వేగం పెంచాలి

- ధాన్యం ఉత్పత్తి తెలంగాణలోనే అధికం
- రైతులను మోసంచేస్తే కఠిన చర్యలు
- రైతు అనుకూల విధానాలు అమలు
- ధాన్యం తడిచినా అధికారులు కొనాల్సిందే
- పౌరసరఫరాల మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి
- కలెక్టర్లకు పౌరసరఫరాల మంత్రి సూచన

రాష్ట్రంలో ధాన్యం కొనుగోలు వేగం పెంచాలని అన్ని జిల్లా కలెక్టర్లు, ఇన్‌ఛార్జి మంత్రులు, శాసన సభ్యులకు పౌరసరఫరాల మంత్రి ఉత్తమ్ సూచించారు. హైదరాబాద్ ఎర్రమంజిల్‌లోని పౌరసరఫరాల భవనంలో వీడియో కాన్ఫరెన్స్‌లో మంత్రి పాల్గొన్నారు. జిల్లాల నుంచి మంత్రులు పొన్నం ప్రభాకర్, జూపల్లి కృష్ణారావు, అడ్లూరి లక్ష్మణ్ సహా కలెక్టర్ల స్థానికంగా కొనుగోలు చేసిన వివరాలు మిగతా 2 లో..

### మరో 2 రోజుల్లో కేరళలోకి నైరుతి

భారత వాతావరణశాఖ చల్లని కబురు అందించింది. నైరుతి రుతుపవనాలు వేగం పుంజుకుని మిగతా 3 లో..



## మేడిగడ్డ వద్ద ఎల్ అండ్ టీలో భారీ అగ్నిప్రమాదం..

ప్రమాదంలో కీలక పత్రాలు బూడిద!

జయశంకర్ భూపాలపల్లి: కాళేశ్వరం ప్రాజెక్టులో భాగమైన మేడిగడ్డ బ్యారేజ్ వద్ద ఆదివారం భారీ అగ్నిప్రమాదం సంభవించింది. బ్యారేజ్ నిర్మాణ, నిర్వహణ బాధ్యతలు చూస్తున్న ప్రముఖ నిర్మాణ సంస్థ ఎల్ అండ్ టీ కార్యాలయంలో ఒక్కసారిగా మంటలు చెలరేగాయి. క్షణాల వ్యవధిలోనే మంటలు ఆఫీస్ అంతటా వ్యాపించడంతో ఆ ప్రాంతాన్ని దట్టమైన పొగలు కమ్మేశాయి. ఈ ప్రమాదంలో మేడిగడ్డ మిగతా 3 లో..

## మళ్లీ పెరిగిన పెట్రోల్, డీజిల్ ధరలు..

పెట్రోల్ లీటరుకు రూ. 2.61 పెంపు

డీజిల్‌పై రూ. 2.71 చొప్పున పెంపు

10 రోజుల వ్యవధిలో నాలుగోసారి పెంపు



పశ్చిమాసియాలో ఉద్రిక్తతలు భారత్ సహా పలు దేశాలపై తీవ్ర ప్రభావం చూపుతున్నాయి. ఈ నెలలో ఇదివరకే మూడుసార్లు పెట్రోల్, డీజిల్ ధరలను పెంచగా.. తాజాగా మరోసారి ఇంధన ధరలు పెరిగాయి. సోమవారం (25 మే 2026) ఉదయం 6 గంటల నుంచి పెరిగిన ధరలు అమలులోకి రానున్నాయి. పెట్రోల్ లీటరుకు రూ. 2.61, డీజిల్‌పై రూ. 2.71 చొప్పున పెంచుతూ ఆయిల్ కంపెనీలు నిర్ణయం తీసుకున్నాయి. దేశ రాజధాని న్యూఢిల్లీలో పెట్రోల్ ధర లీటరుకు 102 రూపాయల 12 పైసలకు చేరుకుంది, డీజిల్ ధర లీటరుకు మిగతా 3 లో..



# ఉచిత విద్యుత్తును రద్దుచేయాలని కుట్ర

ప్రీ పెయిడ్ సంస్థలను బడాబాబులకు అప్పగించే ప్లాన్

కాంగ్రెస్ చేస్తోన్న కుట్రలపై ప్రజలు తిరగబడాలి

బీఆర్ఎస్ కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ విమర్శ

రాష్ట్రంలో ప్రీ పెయిడ్ మీటర్లు, ట్రాన్స్‌ఫార్మర్లు, మోటార్లకు మీటర్లు పెట్టాలని నిర్ణయం తీసుకున్నారు. వ్యవసాయానికి ఉచిత విద్యుత్తును రద్దు చేసి అదానీ, అంబానీ వంటి ప్రీ పెయిడ్ సంస్థలకు అప్పగించే కుట్ర చేస్తున్నారు. ఈ నిర్ణయం అమలు కాక ముందే కాంగ్రెస్ ఫ్యూజ్‌లు పీకేయాలి, అని బీఆర్ఎస్ కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ అన్నారు. 'నా బూతు.. నా భవిష్యత్తు' పేరిట అంబర్‌పేటలోని ఓ ఫంక్షన్ హాల్‌లో నిర్వహించిన బీఆర్ఎస్ బూత్ స్థాయి కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు. రేవంత్‌రెడ్డి చీఫ్ మినిస్టర్(సీఎం) కాదు... కటింగ్ మాస్టర్ (సీఎం) అని కేటీఆర్ దుయ్యబట్టారు. కేసీఆర్ హయాంలో నిర్మాణం చేపట్టి పూర్తయిన వంతెనలు, భవనాలకు జేబులో కత్తెర పెట్టుకొని ప్రారరంభిస్తున్నాడని ఎద్దేవా చేశారు. ప్రతి ఒక్కరి ఇంట్లో ప్రస్తుతం ఉన్న కరెంటు మీటర్లు తొలగించి స్మార్ట్ మీటర్లు పెట్టాలని కాంగ్రెస్ ప్రభుత్వం మిగతా 3 లో..

## పాకిస్థాన్‌లో మరోసారి ఉగ్రదాడి

- బలోచిస్థాన్ ప్రావిన్స్‌లో రైలుపై దాడి
- 24 మంది మృతి, పలువురికి గాయాలు
- మృతుల్లో ఎక్కువ మంది సైనికులే

పాకిస్థాన్‌లో మరోసారి ఉగ్రదాడి కలకలం రేపింది. బలోచిస్థాన్ ప్రావిన్స్‌లోని క్వెట్టా ప్రాంతంలో జాఫర్ ఎక్స్‌ప్రెస్‌పై జరిగిన భారీ బాంబు దాడిలో కనీసం 24



మంది ప్రాణాలు కోల్పోగా, 80 మందికిపైగా గాయపడినట్లు అధికారులు వెల్లడించారు. ఈ ఘటన ఆదివారం ఉదయం చమన్ ఫాటక్ రైల్వే స్టేషన్ సమీపంలో చోటుచేసుకుంది. మిగతా 3 లో..

# సంపాదకీయం

## నిర్మాణాత్మక వైఖరి అవసరం

రేవంత్ రెడ్డి నాయకత్వంలో తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి దాదాపు రెండున్నరేళ్లు దాటింది. ఇక రేవంత్ రెడ్డికి ఉన్నది కేవలం రెండేళ్ల కాలం మాత్రమే. ఈ రెండేళ్లలో ఆయన అనుకున్న పనులు నెరవేరుస్తారా అన్నది అనుమానమే. ఎందుకంటే ఈ రెండున్నరేళ్లలో గట్టిగా ఒక నిర్మాణాత్మక పనికూడా చేపట్టలేదు. ఏ ఒక్క ప్రాజెక్టును పూర్తి చేయాలేదు. ఎందుకంటే కేవలం సంక్షేమాలతో నెట్టుకు వస్తున్నారు. రేషన్ కార్డులు పెంచడం, సన్నబియ్యం ఇవ్వడం, రైతు భరోసా వేయడం వంటివన్నీ అభివృద్ధి కిందకు రావు. ఈ క్రమంలో ఆయన పెద్ద పనిని తలన పెట్టుకున్నారు. అదే ఫ్యూచర్ సిటీ. ఇప్పుడున్న హైదరాబాద్ ఇంతగా పెరగడానికి కొన్ని దశాబ్దాలు పట్టింది. మెల్లాగా ఇది అల్లుకుంటూ పోవడం వల్ల పెరిగందే తప్ప రాత్రికి రాత్రి పెరగలేదు. చంద్రబాబు సైబరాబాద్‌కు బీజం వేసినా, ఇవాళ ఓఆర్‌ఆర్ వరకు నగరం విస్తరించడానికి దాదాపు రెండున్నర దశాబ్దాల కాలం పట్టింది. అందువల్ల ఒక సిటీని కట్టాలంటే అనుకున్నంత ఈజీగా అమాంతంగా కట్టలేం. అమరావతి కోసం నిధులు ఉండీ చంద్రబాబు నానా తంటాలు పడుతున్నారు. మధ్యలో జగన్ మావిగన్ అంటూ కొత్త పల్లవి అందుకున్నారు. అమరావతి ఇప్పట్లో పూర్తి అయ్యేలా లేదు. పోలవరం కట్టడానికి దాదాపు 15 ఏళ్లు పట్టింది. నిధులు ఉండి, ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం ఉపయోగిస్తే ప్రణాళికా బద్ధంగా ముందుకు సాగవచ్చు. కానీ ఫ్యూచర్ సిటీ కోసం రూపాయి కూడా వెచ్చించడానికి లేదు. నిధుల లేమి రాష్ట్రాన్ని పట్టి పీడిస్తోంది. అక్కడ భూములు సేకరించి ఉన్నాయి కనుక ఫ్యూచర్ సిటీ కట్టేయలేం. కొన్ని కార్యాలయాలు తరలించినా, కొందరికి భూములు కేటాయించినా ఇది సాధ్యం అయ్యే పనికాదు. దీనికి తోడు కేవలం రెండంటే రెండేళ్ల కాలం మాత్రమే ఉంది. ఫ్యూచర్ సిటీలో అంతర్జాతీయ ప్రమాణాలతో మౌలిక వసతులు ఏర్పాటు చేయాలని, నెట్ జీరో తరహాలో రూపకల్పన చేయాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అధికారులకు ఆదేశాలు ఇచ్చారు. ఇందులో ఎలాంటి రాజీ పడొద్దని కూడా చెప్పారు. ఈ మేరకు ప్రపంచస్థాయి నగరాలను అధ్యయనం చేసి ఫ్యూచర్ సిటీ నిర్మాణాన్ని చేపట్టాలన్నారు. ఇప్పటికే అక్కడ ఓ ఈవెంట్ నిర్వహించి, పెట్టుబడిదారులను ఆహ్వానించినా, అక్కడ ఎలాంటి మౌళిక వసతులు లేకుండా ఎలా అడుగు వేస్తారో అధికారుకలకు కూడా అర్థం కాదు. ఫ్యూచర్ సిటీలో భూ కేటాయింపులు, పరిశ్రమల ఏర్పాటు అంశాలపై ఎన్ని ఆదేశాలు జారీ చేసినా నిర్దిష్ట ప్రణాళిక మేరకు ముందుకు సాగాల్సి ఉంటుంది. ప్రజాప్రతినిధులు, సివిల్ సర్వీస్ అధికారులు, జర్నలిస్టుల కోసం 500 ఎకరాలు కేటాయించాలని నిర్ణయించారు. మౌలిక సదుపాయాల నిర్మాణం తర్వాతే భూ కేటాయింపులు జరపాలన్నారు. అంతర్జాతీయ స్థాయి సంస్థలను ఫ్యూచర్ సిటీకి తీసుకువచ్చేలా కృషి చేయాలని అధికారులకు సూచించారు. కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన హెల్త్ క్లస్టర్‌ను కూడా తీసుకొద్దామని, అవసరమైతే ప్రధాని నరేంద్రమోదీని కలిసి హెల్త్ క్లస్టర్ కేటాయించాలని విజ్ఞప్తి చేద్దామన్నారు. జూన్ నెలలో ఫ్యూచర్ సిటీ ఇండస్ట్రియల్ పార్క్‌లో పరిశ్రమల ఏర్పాటుకు శంకుస్థాపన జరిగేలా చర్యలు తీసుకోవాలని అధికారులకు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సూచించారు. భూ కేటాయింపు జరిగిన వెంటనే పరిశ్రమల నిర్మాణం ప్రారంభించేలా నిబంధనలు రూపొందించాలన్నారు. పెట్టుబడులను ఆకర్షించటం కోసం 'ఇన్వెస్ట్ తెలంగాణ' పేరిట ప్రత్యేక సెల్‌ను ఏర్పాటు చేయాలని, దీనికి లోగో, వెబ్‌సైట్ రూపొందిం చాలని ఆదేశించారు. పెట్టుబడులకు ముందుకొచ్చేవారికి ఎస్కార్ట్ ఆఫీసర్ వ్యవస్థను తీసుకురావాలని, గ్రూప్-1 స్థాయి అధికారులను నియమించాలన్నారు. ఇవన్నీ బాగానే ఉన్నా, అక్కడ మౌళిక వసతులు, ముఖ్యంగా రోడ్లు, నీరు, విద్యుత్ వంటి సౌకర్యాలను పెద్ద ఎత్తున చేపట్టాల్సి ఉంటుంది. బుల్లెట్ ట్రెయిన్ ప్రాజెక్టు కోసం భూ సేకరణ ప్రారంభించాలని ఆదేశాలు జారీ చేసినా, అందుకు కేంద్రం త్వరగా నిధులు విడుదల చేయాల్సి ఉంది. 1500 ఎకరాల్లో డేటా సిటీని ఏర్పాటు చేయాలన్నారు. ఇంతవరకు బాగానే ఉన్నా ఫ్యూచర్ సిటీ దేనికి ప్రాధాన్యం అన్నది కూడా ముఖ్యమే. ఇప్పటికిప్పుడు అక్కడికి వెళ్లి ఉండలేం. అక్కడ ఎలాంటి మౌళిక వసతులు లేకుండా ఎవ్వరు కూడా ఉండలేరు. ఇది ఓరకంగా చెప్పాలంటే త్రిశంకు స్వర్గాన్ని సృష్టించడమే అవుతుంది. 2029లో జరిగే ఎన్నికల తర్వాత కూడా తానే ముఖ్యమంత్రిగా ఉంటానని... పదిన్నరేళ్లు సీఎంగా పనిచేసి రికార్డు సృష్టిస్తానని రేవంత్‌రెడ్డి ఇటీవలే ప్రకటించారు. బహుశా ఇదే ధీమాతో మరో పదేళ్లకు దీని గురించి ప్లాన్ వేసుకున్నారా అన్నది తెలియదు. ఒకవేళ సిఎం రేవంత్ రెడ్డిని ప్రజలు మరోమారు గెలిపించక పోతే ఫ్యూచర్ సిటీ ఫ్యూచర్ ఏంటన్నది ప్రశ్నార్థకం. ఒకవేళ కాంగ్రెస్ అధికారంలోకి వచ్చినా ఎవరు సిఎం అన్నది అప్పుడే నిర్ణయిస్తారు. ఒక్క వైఎస్ విషయంలో మాత్రమే రెండో ఆలోచన లేకుండా ఆయనను సిఎం చేశారు. అధిష్ఠానం ఎవరిని నిర్ణయిస్తే వారే ముఖ్యమంత్రి అని ప్రకటించడం కాంగ్రెస్ ఆనవాయితీ. దీనికి భిన్నంగా, వచ్చే ఎన్నికల తర్వాత కూడా తానే ముఖ్యమంత్రి అని రేవంత్‌రెడ్డి ప్రకటించుకున్నారు. ఆయన చేసిన ఈ ప్రకటన కొంతమంది కాంగ్రెస్ నాయకులకు మింగుడు పడకపోవచ్చు. అయితే తనకు తాను ఇలా ప్రకటించుకున్నా, పరిస్థితులు మన చేతుల్లో లేవు. తమిళనాడు, కేరళ, బెంగాల్ పరిస్థితులు చూశాం. వచ్చే రెండేళ్లలో ప్రభుత్వం పట్ల ప్రజల్లో వ్యతిరేకత ఏర్పడకుండా జాగ్రత్తలు తీసుకోవడం చాలా ముఖ్యం. మంత్రుల తీరు కూడా ఎవరికి వారే యమునా తీరే అన్నట్టుగా ఉంటోంది. కొంతమంది మంత్రులు సమాంతర వ్యవస్థలను నడుపుతున్నారన్న విమర్శ ఉంది. కాబట్టి నిర్మాణాత్మక వైఖరి అవసరం. అందుకు అనుగుణంగా కార్యాచారణ కావాలి. ప్రజల్లో ఇమేజ్ సంపాదించాలి. ఇవన్నీ చేసి, మళ్లీ అధికారంలోకి వస్తేనే ఫ్యూచర్ సిటీపై ప్రభావం ఉంటుంది. లేకుంటే ఈ రెండేళ్ల స్వల్ప కాలంలో ఇది మనుగడలోకి రావడం ముమ్మాటికీ సాధ్యం కాకపోవచ్చు.

# ఉక్కిరిబిక్కిరి

మొదటిపేజీ తరువాయి..

ఏలూరు జిల్లా కుక్కునూరు, పోలవరం జిల్లా కూనవరంలో 47.3 డిగ్రీలు, కృష్ణా జిల్లా నందివాడలో 47.1 డిగ్రీల చొప్పున అత్యధిక ఉష్ణోగ్రతలు రికార్డయ్యాయి. రాష్ట్రంలోని మొత్తం 17 జిల్లాల్లోని దాదాపు 174 మండలాల్లో పగటి ఉష్ణోగ్రతలు 44 డిగ్రీల మార్కును దాటేశాయి. ద్రోణి ప్రభావంతో ప్రకాశం, మార్కాపురం, కర్నూలు, నంద్యాల, అనంతపురం,చిత్తూరు జిల్లాల్లో అక్కడక్కడ పిడుగులతో కూడిన తేలికపాటి, మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉంది. మన్యం, అల్లూరి, పోలవరం, అనకాపల్లి, రాయలసీమ జిల్లాల్లో పిడుగులతో కూడిన తేలికపాటి వర్షాలు కురిసే అవకాశం ఉంది.మరోవైపు తెలంగాణలోనూ ఎండల తీవ్రత విపరీతంగా పెరిగింది.

రాష్ట్రంలోనే అత్యధికంగా కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా దహేగాం మండలం కుంచవెల్లిలో 46.5 డిగ్రీల ఉష్ణోగ్రత నమోదైంది. అలాగే మంచిర్యాల జిల్లా దండేపల్లి మండలం వెల్గనూర్‌లో 46.4 డిగ్రీలు, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వారావుపేటలో 46.3 డిగ్రీల ఉష్ణోగ్రతలు రికార్డయ్యాయి. ఉత్తర, తూర్పు తెలంగాణ జిల్లాల్లో వడగాల్పుల ప్రభావం తీవ్రంగా ఉంది. వడదెబ్బతో అత్యధికంగా ఉమ్మడి వరంగల్ జిల్లాలో 20 మంది చనిపోగా, ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో 16 మంది, ఖమ్మం జిల్లాలో 11 మంది, నల్గొండలో 5 మంది, ఆదిలాబాద్‌లో నలుగురు వ్యక్తులు, సిద్దిపేట జిల్లాలో ఇద్దరు మృతిచెందారు. రెండు రాష్ట్రాల్లోనూ రాబోయే మరో మూడు రోజుల పాటు ఎండలు, వడగాల్పుల తీవ్రత ఇలాగే కొనసాగే అవకాశం ఉందని వాతావరణ శాఖ, విపత్తుల నిర్వహణ సంస్థ హెచ్చరించాయి. తీవ్రమైన వడగాల్పుల దృష్ట్యా ప్రజలు అత్యంత అప్రమత్తంగా ఉండాలని సూచించారు.

అత్యవస ర పనులు ఉంటే తప్ప ఉదయం 11 గంటల నుంచి సాయంత్రం 4 గంటల మధ్య కాలంలో ఎవరూ ఇళ్ల నుంచి బయటకు రావద్దని, వడదెబ్బ తగలకుండా తగిన జాగ్రత్తలు, తగినన్ని నీళ్లు తీసుకోవాలని అధికారులు ప్రజలను కోరారు. వేసవి కాలంలో పెరుగుతున్న అధిక ఉష్ణోగ్రతలు, నిప్పు రవ్వల కారణంగా రాష్ట్రవ్యాప్తంగా వరుస అగ్నిప్రమాదాలు సంభవిస్తున్నాయని మంత్రి పొన్నం ప్రభాకర్ ఆందోళన వ్యక్తం చేశారు. దీనివల్ల గీతా కార్మికులకు జీవనాధారమైన ఈత, తాటి వనాలు పూర్తిగా దగ్ధమవుతున్నాయని, కాబట్టి గౌడ సోదరులు ఎంతో అప్రమత్తంగా ఉండాలని ఆయన సూచించారు. ఇటీవల కాలంలో జమ్మికుంట మండలం మడిపల్లి గ్రామం, జగిత్యాల జిల్లా మెట్‌పల్లి మండలం మెట్ల చిట్టాపూర్, అలాగే రాజన్న సిరిసిల్ల జిల్లా కొనరావుపేట మండలం కొలనూరు ప్రాంతాల్లో జరిగిన అగ్నిప్రమాదాల వల్ల ఈత వనాలు పూర్తిగా కాలిపోయి, ఆయా గౌడ కుటుంబాలకు భారీ ఆర్థిక నష్టం వాటిల్లిందని మంత్రి గుర్తు చేశారు. ఈత, తాటి చెట్లను కాపాడుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యతని, వాటి సంరక్షణ ద్వారానే గౌడ కుటుంబాల జీవనోపాధిని రక్షించగలమని స్పష్టం చేశారు. ఇలాంటి అగ్నిప్రమాదాలను నివారించేందుకు గీతా కార్మికులు గ్రామ స్థాయిలో కలిసికట్టుగా చెట్ల సంరక్షణ కార్యక్రమాలను చేపట్టాలని పిలుపునిచ్చారు. ఈత, తాటి చెట్ల కింద పేరుకుపోయిన ఎండిపోయిన ఆకులు, చెత్తను ఎప్పటికప్పుడు తొలగించి పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలని, చెట్లకు నీరు పట్టడం వంటి ముందస్తు చర్యలు తీసుకుంటే ప్రమాదాలను గణనీయంగా తగ్గించవచ్చని సూచించారు. వీటితో పాటు ఈ వనాల సమీపంలో ఎవరూ బీడీలు, సిగరెట్లు కాల్చకుండా జాగ్రత్తలు పాటించాలని, నిర్లక్ష్యంగా నిప్పు వేయకూడదని హెచ్చరించారు. ఎక్కడైనా మంటలు కనిపించిన వెంటనే అగ్నిమాపక శాఖకు సమాచారం అందించాలని కోరారు. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న గీతా కార్మికులలో అగ్నిప్రమాదాల నివారణపై అవగాహన పెంపొందించేందుకు క్షేత్రస్థాయిలో ప్రత్యేక కార్యక్రమాలను నిర్వహించాలని తాను ఇప్పటికే ఎక్సైజ్ అధికారులకు ఆదేశాలు జారీ చేసినట్లు మంత్రి పొన్నం ప్రభాకర్ తన పోస్ట్‌లో పేర్కొన్నారు.

# ధాన్యం కొనుగోలు వేగం పెంచాలి



మొదటిపేజీ తరువాయి..

ఎదుర్కొంటున్న సవాళ్లపై చర్చించారు. సీఎస్ కృష్ణారావు సైతం వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొని దేశ చరిత్రలో ఎక్కువ ధాన్యం మన రాష్ట్రంలోనే ఉత్పత్తి అయిందని రాష్ట్ర ప్రభుత్వం వాటిని కొనుగోలు చేస్తున్నట్లు చెప్పారు. రైతలకు మేలు చేస్తున్న ప్రభుత్వం విధానాలను అందరం కలిసి అవగహన కల్పించాలని చెప్పారు. ప్రతిపక్షం చేసే నిరాధార ఆరోపణలను ఖండించాలని మంత్రి ఉత్తమ్ చెప్పారు. ఇప్పటికే 58.7 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొని 8,749 కోట్లు రైతుల ఖాతాల్లో నేరుగా జమ చేసామని వెల్లడించారు. మిగిలిన వాటిని వారంలోనే కొనుగోలు చేసేలా ప్రణాళికలు రచించామని తెలిపారు. కేంద్రం ప్రభుత్వం మొత్తం ధాన్యం కొనుగోలు చేసి ఉంటే ఈ సమస్యలు వచ్చేవి కాదని చెప్పారు. రాష్ట్రంలో రేవంత్ సర్కార్ రైతు అనుకూల విధానల వలన పంట ఉత్పత్తి పెరిగిందని వెల్లడించారు.రాష్ట్రంలో 8,575 ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఉన్నాయని పౌరసరఫరాల మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి పేర్కొన్నారు. 51 లక్షల టన్నుల ధాన్యం కొని రైతులకు చెల్లింపులు చేశామన్నారు. ఈ ఒక్క ఏడాదిలోనే వరి రైతులకు రూ.45 వేల కోట్లు చెల్లించినట్లు వెల్లడించారు. వ్యవసాయ ఉత్పత్తులను ఇంత భారీగా కొన్న రాష్ట్రం మరొకటి లేదని పేర్కొన్నారు. ఇన్ని వేల కోట్లతో వరి ధాన్యం కొనుగోలు ఎక్కడా ఎప్పుడూ జరగలేదని వెల్లడించారు. ఖరీఫ్, రబీ పంటలకు కలిపి రూ.42 వేల కోట్ల నుంచి రూ.45 వేల కోట్లు చెల్లిస్తున్నామన్నారు. తరుగు పేరుతో రైతులను మోసం చేస్తే కఠిన చర్యలు ఉంటాయని హెచ్చరించారు. లారీల కొరత ఉందని అధికారులు చెప్తున్నారని దీనికోసం ఇసుక, సిమెంట్ రవాణా లారీలను వాడుకోవాలని అధికారులను సూచించామన్నారు.రాష్ట్రంలో 8,575 ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఉన్నాయి. 51 లక్షల టన్నుల ధాన్యం కొని రైతులకు చెల్లింపులు చేశాం. ఈ ఒక్క ఏడాదిలోనే వరి రైతులకు రూ.45 వేల కోట్లు చెల్లించాం. వ్యవసాయ ఉత్పత్తులను ఇంత భారీగా కొన్న రాష్ట్రం మరొకటి లేదు. ఇన్నివేల కోట్లతో వరి ధాన్యం కొనుగోలు ఎక్కడా ఎప్పుడూ జరగలేదు. ఖరీఫ్, రబీ పంటలకు కలిపి రూ.42 వేల కోట్ల నుంచి రూ.45 వేల కోట్లు చెల్లిస్తున్నాం. తరుగు పేరుతో రైతులను మోసం చేస్తే కఠిన చర్యలు ఉంటాయి. లారీల కొరత ఉందని అధికారులు చెప్తున్నారు. ఇసుక, సిమెంట్ రవాణా లారీలను వాడుకోవాలని అధికారులను సూచించామని అన్నారు. రైసు మిల్లుల్లో తెలంగాణ ప్రజలు చాలా తక్కువగా పనిచేస్తున్నారని ఆయన తెలిపారు. మన రాష్ట్రంలో ఎక్కువగా బిహార్, బెంగాల్ రాష్ట్రాల కార్మికులు పనిచేస్తున్నారని పేర్కొన్నారు. బెంగాల్ కార్మికులు ఈసారి ఓట్ల కోసం వెళ్లి చాలా మంది తిరిగి రాలేదని చెప్పారు. కార్మికులు, లారీల కొరత వల్లే ధాన్యం తరలింపు ఆలస్యం అవుతోందని వెల్లడించారు. వర్షాల వల్ల ధాన్యం తడిచినా అధికారులు కొనాల్సిందేనని ఆదేశించారు. ఫీల్డ్‌లో 21 కోట్ల గన్నీ బ్యాగులు ఉన్నాయి, కొరత లేదన్నారు. ప్రభుత్వానికి చెడ్డ పేరు తెచ్చేలా అధికారులు వ్యవహరించవద్దని ఆజ్ఞాపించారు.

డిప్యూటీ సి.ఎం. మల్లు భట్టి విక్రమార్క మాట్లాడుతూ యాసంగి ధాన్యం కొనుగోళ్లను అనేక సవాళ్ల మధ్య కూడా విజయవంతంగా కొనుగోలు నిర్వహించిన పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డికి అభినందనలు తెలిపారు. ఈ ఏడాది భారీ స్థాయిలో వరి దిగుబడి వచ్చినప్పటికీ ఎలాంటి ఇబ్బందులు లేకుండా ధాన్యం కొనుగోళ్లు కొనసాగుతున్నాయని పేర్కొన్నారు.ఇటీవల మంత్రివర్గం సన్‌ఫ్లవర్ పంట కొనుగోలుకు ఆమోదం తెలిపిందని, ఇందుకు అవసరమైన ఏర్పాట్లు వెంటనే చేయాలని అధికారులను ఆదేశించారు.ఖమ్మం జిల్లాలో ధాన్యం కొనుగోళ్లు సజావుగా కొనసాగుతున్నాయని,అధికారులు సమర్థవంతంగా పనిచేశారని డిప్యూటీ సీఎం ప్రశంసించారు. ఖమ్మం జిల్లాలో ఇప్పటివరకు 1,23,560 మెట్రిక్ టన్నుల ధాన్యం రాగా, అందులో 1,12,922 మెట్రిక్ టన్నులు కొనుగోలు చేశామని తెలిపారు.ప్రస్తుతం కొనుగోలు కేంద్రాల్లో సుమారు 10 వేల మెట్రిక్ టన్నుల ధాన్యం మాత్రమే ఉందని, మరో 16 వేల టన్నుల వరకు వచ్చే అవకాశం ఉందని చెప్పారు. మిగిలిన ధాన్యాన్ని కూడా కొనుగోలు చేసేందుకు అన్ని ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు.గతంలో రైతులకు ధాన్యం చెల్లింపులు నెలల తరబడి పెండింగ్‌లో ఉండి తీవ్ర ఇబ్బందులు ఎదురయ్యేవని, కానీ ప్రస్తుతం ప్రజా ప్రభుత్వ పాలనలో మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ఆధ్వర్యంలో గంటల వ్యవధి లోనే రైతుల ఖాతాల్లో చెల్లింపులు జరుగుతున్నాయని పేర్కొన్నారు.పట్టణాభివృద్ధిలో వాయు కాలుష్య నియంత్రణ కీలకమని, పంట అవశేషాలను పొలాల్లో కాల్చడం కూడా వాయు కాలుష్యానికి ప్రధాన కారణాల్లో ఒకటని డిప్యూటీ సీఎం తెలిపారు.దీనివల్ల కాలుష్యంతో పాటు పక్క పొలాలకు మంటలు వ్యాపించి ప్రమాదాలు కూడా జరుగుతున్నాయని అన్నారు.ప్రతి గ్రామంలో పంట అవశేషాలను కాల్చకుండా టామ్‌టామ్ ద్వారా రాబోయే 15 నుంచి 30 రోజుల పాటు విస్తృత ప్రచారం నిర్వహించాలని అధికారులను ఆదేశించారు. గ్రామాల్లో అవగాహన కార్యక్రమాలు నిర్వహించిన తర్వాత కూడా ఎవరైనా పంట అవశేషాలను కాల్చేందుకు ప్రయత్నిస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేయాలని సూచించారు.మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డి మాట్లాడుతూ మే చివరి నాటికి ధాన్యం కొనుగోలు వంద శాతం పూర్తయ్యేలా జిల్లా కలెక్టర్లు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. స్థానికంగా ఉండే హమాలీలు, రవాణా సమస్యల పరిష్కారానికి మంత్రులు, ప్రజా ప్రతినిధులు, అధికారులు సమన్వయంతో అవసరమైన చర్యలు తీసుకోవాలని సూచించారు. వంద శాతం పెండింగ్ రైస్ డెలివరీ పూర్తి చేసిన డిఫాల్ట్ రైస్ మిల్లర్ల నుంచి అండర్ టేకింగ్ తీసుకుని ధాన్యం కేటాయింపు చేయాలని మంత్రి పేర్కొన్నారు.మంత్రి తుమ్మల నాగేశ్వర రావు మాట్లాడుతూ మంత్రివర్గం సన్‌ఫ్లవర్ కొనుగోలుకు ఆమోదం తెలిపిందని, అవసరమైన చర్యలు వెంటనే చేపట్టాలని అన్నారు.చివరి గింజ వరకు పంట కొనుగోలు జరిగేలా చూడాలని,వరి కొయ్యలను కాల్చకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు.ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస్ రెడ్డి, సంబంధిత శాఖల జిల్లా అధికారులు,తదితరులు పాల్గొన్నారు.




## ప్రమాదంలో లక్షల మంది విద్యార్థుల భవిష్యత్

మొదటిపేజీ తరువాయి..

విమర్శించారు. వరుసగా జరుగుతున్న నీట్ పేపర్ లీక్‌లకు ప్రభుత్వ ఉదాసీనతే కారణమని పేర్కొన్నారు. అందుకే దీనికి బాధ్యత వహిస్తూ కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ తక్షణమే పదవి నుంచి తప్పుకోవాలని మరోసారి డిమాండ్ చేశారు. తెలంగాణలోని హైదరాబాద్‌లో నేషనల్ స్టూడెంట్స్ యూనియన్ ఆఫ్ ఇండియా (ఎన్‌ఎస్‌యూఐ) ఆధ్వర్యంలో జరిగిన నిరసన వీడియోను జతచేస్తూ రాహుల్ ఎక్స్ వేదికగా ఓ పోస్టు పెట్టారు. అందులో రాహుల్ ప్రధాని మోదీపై విమర్శలు గుప్పించారు.నీట్ పేపర్ లీక్‌కు నిరసనగా ఎన్‌ఎస్‌యూఐ అధ్యక్షుడు వినోద్ జాఖర్ ఆధ్వర్యంలో ఆ సంస్థ సభ్యులు హైదరాబాద్‌లో పాదయాత్ర నిర్వహించారు. యువజన వ్యతిరేక విధానాలను అవలంబిస్తే ఊరుకునేది లేదని కేంద్ర ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఇక కాంగ్రెస్ పార్టీ కూడా ఈ సమస్యపై స్పందిస్తూ, రాహుల్ గాంధీ షేర్ చేసిన వీడియోనే రీషేర్ చేసింది. నీట్ పేపర్ లీక్ అనేది లక్షలాది మంది విద్యార్థుల భవిష్యత్‌ను చీకట్లోకి నెట్టేసిందని పేర్కొంది.నీట్ పేపర్ లీక్ సమస్యపై ఎన్‌ఎస్‌యూఐ తనదైన రీతిలో స్పందించింది. నీట్-యూజీ 2026 పేపర్ లీక్ అనేది '22 లక్షల మంది విద్యార్థుల కలలపై జరిగిన దాడి' అని అభివర్ణించింది. విద్యార్థుల భవిష్యత్‌తో చలగాటమాడడాన్ని ఇకపై సహించేది లేదని, ధర్మేంద్ర ప్రధాన్ వెంటనే రాజీనామా చేయాలని డిమాండ్ చేసింది. నీట్ పేపర్ లీక్‌కు బాధ్యులైన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని స్పష్టం చేసింది.

## పేమెంట్ గేట్‌వే వ్యవస్థ బలోపేతం

మొదటిపేజీ తరువాయి..

సీరియస్‌గా స్పందించింది. ఇటీవల దేశవ్యాప్తంగా పలువురు విద్యార్థులు చెల్లింపులు విఫలమవడం, డబ్బులు కట్ అయ్యి సేవలు అందకపోవడం, రిఫండ్ ఆలస్యం కావడం వంటి ఇబ్బందులు ఎదుర్కొంటున్న నేపథ్యంలో కేంద్ర విద్యాశాఖ ప్రత్యేక చర్యలు చేపట్టింది. ఈ అంశంపై కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్.. కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్‌తో కీలకంగా చర్చించారు. విద్యార్థులు, తల్లిదండ్రులు ఎదుర్కొంటున్న సమస్యలను దృష్టిలో పెట్టుకుని సీబీఎస్‌ఈ చెల్లింపు వ్యవస్థను పూర్తిగా బలోపేతం చేయాలని నిర్ణయించారు. ఈ క్రమంలోనే నాలుగు ప్రధాన ప్రభుత్వ రంగ బ్యాంకులను రంగంలోకి దింపుతున్నారు. స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, బ్యాంక్ ఆఫ్ బరోడా, కెనరా బ్యాంక్, ఇండియన్ బ్యాంక్ కలిసి సీబీఎస్‌ఈ చెల్లింపు గేట్‌వే వ్యవస్థను మరింత పటిష్టం చేయనున్నాయి.ఈ బ్యాంకులు సీబీఎస్‌ఈ పోస్ట్ ఎగ్జామ్ సేవల పోర్టల్‌తో సమన్వయం చేసుకుని.. విద్యార్థులు చెల్లింపులు సులభంగా చేయగలిగేలా కొత్త ప్రోటోకాల్స్ అమలు చేయనున్నాయి. ముఖ్యంగా చెల్లింపు లోపాలు తగ్గించడం, డబ్బులు రెండుసార్లు కట్ అయితే ఆటోమేటిక్ రిఫండ్ ఇవ్వడం, సర్వర్ సమస్యలు లేకుండా స్థిరమైన వ్యవస్థ ఏర్పాటు చేయడం వంటి అంశాలపై దృష్టి పెట్టనున్నాయి. అంతేకాదు.. సీబీఎస్‌ఈ ప్రస్తుత పేమెంట్ గేట్‌వే వ్యవస్థను పూర్తిగా మార్చాలని ధర్మేంద్ర ప్రధాన్ అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. విద్యార్థులకు ఇబ్బందులు లేకుండా వేగవంతమైన, సురక్షితమైన డిజిటల్ చెల్లింపుల వ్యవస్థను అందుబాటులోకి తీసుకురావడమే లక్ష్యంగా ఈ చర్యలు చేపడుతున్నట్లు కేంద్ర ప్రభుత్వం తెలిపింది. ఈ నిర్ణయంతో దేశవ్యాప్తంగా లక్షలాది మంది సీబీఎస్‌ఈ విద్యార్థులకు ఊరట లభించనుంది. ముఖ్యంగా రీ-వెరిఫికేషన్, రీ-ఎవాల్యుయేషన్ కోసం దరఖాస్తు చేసే సమయంలో ఎదురయ్యే టెక్నికల్ సమస్యలు తగ్గే అవకాశముందని అధికారులు భావిస్తున్నారు.

## నేటినుండి నుంచి 'రైతు గోస - బీజేపీ భరోసా' యాత్ర

మొదటిపేజీ తరువాయి..

ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు పెద్ద ఎత్తున పాల్గొంటారని ఆయన తెలిపారు. సీఎం రేవంత్‌రెడ్డికి రైతులతో రాజకీయాలు చేయడం అలవాటుగా మారిందని విమర్శించారు. రాష్ట్రంలో ఎనభై శాతం ధాన్యం కొనుగోలు ఎక్కడ జరిగిందో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సమాధానం చెప్పాలని రఘునందన్ రావు డిమాండ్ చేశారు. అధికారులు ఇచ్చిన తప్పుడు నివేదికలను చూసి సీఎం ప్రజలకు తప్పుడు సమాచారం ఇవ్వడం సరికాదన్నారు. ముఖ్యమంత్రి హోదాలో ఆయనకు నచ్చిన జిల్లాకు వెళ్లి క్షేత్రస్థాయిలో నేరుగా రైతులతో మాట్లాడితే, కొనుగోళ్లు ఎంతవరకు జరిగాయో అసలు నిజాలు తెలుస్తాయని హితవు పలికారు. ఈ రెండు రోజుల యాత్రలో భాగంగా కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాల మీద తాము నేరుగా రైతులతోనే మాట్లాడిస్తామని రఘునందన్ రావు పేర్కొన్నారు. తాము రాజకీయాలు చేయాలనుకుంటే వేరేలా చేస్తామని, కానీ తమకు కావాల్సింది కేవలం అన్నదాతల సంక్షేమమేనని స్పష్టం చేశారు. ఎన్నికల మేనిఫెస్టోలో రైతులకు కాంగ్రెస్ ఇచ్చిన వాగ్దానాలను కాలయాపన చేయకుండా వెంటనే అమలు చేయాలని ఆయన డిమాండ్ చేశారు.

## హిందూ సమ్మేళనానికి
# భారీగా హాజరైన హిందూ బంధువులు






హైదరాబాద్, మే 24, ( సాక్ష్యం న్యూస్ ) : హిందూ సమ్మేళన నిర్వహన సమితి ఆధ్వర్యం ముషీరాబాద్ నియోజకవర్గం గాంధీనగర్ డివిజన్ లోని ఆంధ్రాకేఫ్ చౌరస్తా వద్ద హిందూ సమ్మేళనం ఘనంగా జరిగింది. శనివారం రాత్రి జరిగిన ఈ సమ్మేళనానికి ముఖ్య తిథులుగా శ్రీ శ్రీ శ్రీ స్వామి శాంతానంద సరస్వతి, ప్రధాన వక్తలుగా సమాచార భారతి కోశాధికారి పులిగడ్డ రాఘవేంద్ర, అత్యధిక ప్రవచన కర్త కొముది వేదాంతం హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... హిందువుల ఐక్యతను ప్రభావితం చేసి, వాడ వాడలా, గడప గడపకు హిందూ సంస్కృతి, సంప్రదాయాలను చేరవేయాలన్నారు. మన భారత దేశం పట్ల గౌరవాభిమానం, ఏకాత్మత భావన, స్వధర్మం పట్ల అంకిత భావం, సేవాగుణం వంటి వాటిని వికసింప చేసేందుకు, హిందులందరి భాగసౌమ్యాన్ని కోరాలన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి సికింద్రాబాద్ పార్లమెంట్ జాయింట్ కన్వీనర్ ఎ.వినయ్ కుమార్, రామకృష్ణ శాస్త్రి, వెంకటరమణ, డాక్టర్.చంద్రశేఖర్, బిజెపి డివిజన్ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు నవీన్, ఆనంద్‌రావు, బిజెపి సీనియర్ నాయకులు శ్రీకాంత్, దామోదర్, రాజు, పాల శ్రీనివాస్, ఎం.ఉమేష్, శ్రీనివాస్ రావు, అరుణ్ కుమార్, సాయి కుమార్, జ్ఞానేశ్వర్, నీరజ్, సంతోష్, సంపత్ యాదవ్, సంయుక్త రాణి, సోమిషెట్టి శ్రీనివాస్, రాధాకృష్ణ, సత్యనారాయణ, హిందు బంధువులు, రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ ప్రతినిధులు, బిజెపి నాయకులు, యువకులు, మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## ఆర్యసమాజ వైదిక పురోహితులకు
## గౌరవ వేతనం కల్పించాలని బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడికి వినతి



సికింద్రాబాద్, మే 23 (సాక్ష్యం): తెలంగాణ ఆర్యసమాజానికి చెందిన వైదిక పురోహితులకు ప్రభుత్వం ద్వారా గౌరవ వేతనం కల్పించాలని కోరుతూ బీజేపీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్. రామచంద్రరావుకు డాక్టర్ ధర్మతేజ వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ముస్లిం మత గురువులు, క్రైస్తవ ఫాదర్లు, దేవాలయ అర్చకులకు ప్రతి నెల గౌరవ వేతనాలు చెల్లించడంతో పాటు వారి సంక్షేమం కోసం పలు పథకాలను అమలు చేస్తోందని తెలిపారు.ఆర్యసమాజానికి చెందిన వైదిక పురోహితులు కూడా గత 150 సంవత్సరాలుగా యజ్ఞాలు, వివాహాలు, గృహప్రవేశాలు, ఇతర వైదిక సంస్కారాలను నిర్వహిస్తూ సమాజ సేవ చేస్తున్నప్పటికీ, వారికి ప్రభుత్వం నుంచి ఎలాంటి గౌరవ వేతనం అందడం లేదని పేర్కొన్నారు. వారి సంక్షేమం కోసం కూడా ప్రత్యేక చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. ఆర్యసమాజం స్థాపనకు 150 సంవత్సరాలు పూర్తవుతున్న సందర్భంగా ఆ సంస్థ సేవలను గుర్తించి, తెలంగాణలోని ఆర్యసమాజ వైదిక పురోహితులకు ప్రతి నెల రూ.11 వేల గౌరవ వేతనం అందించేలా చర్యలు తీసుకోవాలని ఆయన కోరినట్లు తెలిపారు. ఆర్యసమాజం హైదరాబాద్ విముక్తి ఉద్యమంలో నిజాం, రజాకార్లకు వ్యతిరేకంగా కీలక పాత్ర పోషించిందని, సంస్థ సేవలు చారిత్రకంగా నిలిచాయని ఆయన పేర్కొన్నారు.

## బ్రహ్మపురి కాలనీ అధ్యక్షుడిగా మాధ శంకర్ గౌడ్ ఎన్నిక



ఉప్పల్, మే 24 (సాక్ష్యం): మల్లాపూర్ డివిజన్ పరిధిలోని బ్రహ్మపురి కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ ఎన్నికలు ఉత్కంఠభరితంగా జరిగాయి. ఈ ఎన్నికల్లో పులి గుర్తుపై పోటీ చేసిన అభ్యర్థి మాధ శంకర్ గౌడ్ విజయం సాధించారు. ఆయనకు మొత్తం 145 ఓట్లు లభించగా, సమీప ప్రత్యర్థి చారికి 104 ఓట్లు వచ్చాయి. దీంతో 41 ఓట్ల మెజారిటీతో మాధ శంకర్ గౌడ్ ఘన విజయం సాధించారు. విజయం అనంతరం మాధ శంకర్ గౌడ్ మాట్లాడుతూ బ్రహ్మపురి కాలనీ సమగ్ర అభివృద్ధికి తన వంతు కృషి చేస్తానని తెలిపారు. కాలనీలో మౌలిక వసతుల అభివృద్ధి, ప్రజా సమస్యల పరిష్కారం, సంక్షేమ కార్యక్రమాల అమలుకు ప్రాధాన్యత ఇస్తానని పేర్కొన్నారు. తనపై నమ్మకం ఉంచి ఓటు వేసి గెలిపించిన ప్రతి కాలనీవాసికి ఆయన కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయనకు మద్దతుదారులు, కాలనీవాసులు శుభాకాంక్షలు తెలియజేసి హర్షం వ్యక్తం చేశారు.

## నిరుపేద కుటుంబానికి
## ఆర్థిక సాయం అందించిన కాంగ్రెస్ నాయకుడు



సికింద్రాబాద్, మే 24 (సాక్ష్యం) : సికింద్రాబాద్ నియోజకవర్గం మెట్టుగూడ డివిజన్ కాంగ్రెస్ నాయకుడు శ్రీ ర్యాల రాజేందర్ యాదవ్ మానవతా దృక్పథాన్ని చాటుకున్నారు. సికింద్రాబాద్ జిల్లా కాంగ్రెస్ కమిటీ జనరల్ సెక్రటరీగా ఉన్న మెట్టుగూడకు చెందిన రాము కుటుంబంలో ఇటీవల ఆయన తండ్రి మృతి చెందడంతో వారి నివాసానికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ సందర్భంగా కుటుంబానికి ధైర్యం చెప్పిన ర్యాల రాజేందర్ యాదవ్, తన వంతుగా రూ.4,000 ఆర్థిక సహాయాన్ని అందజేశారు. కష్టకాలంలో కుటుంబానికి అండగా ఉంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, కార్యకర్తలు పాల్గొని కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు.

### ఇల్లందలో ఘనంగా
## మహేష్ కుమార్ గౌడ్ జన్మదిన వేడుకలు

వర్ధన్నపేట, మే 24,(సాక్ష్యం): టిపిసిసి రాష్ట్ర అధ్యక్షులు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ జన్మదిన వేడుకలు ఇల్లంద లో ఘనంగా నిర్వహించిన వర్ధన్నపేట మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు. తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ రాష్ట్ర అధ్యక్షులు, ఎమ్మెల్సీ బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ 59 జన్మదినం సందర్భంగా వర్ధన్నపేట మండలంలోని ఇల్లంద మార్కెట్ యార్డు ఆవరణలో వర్ధన్నపేట మండల కాంగ్రెస్ నాయకత్వం ఆధ్వర్యంలో కేకు కట్ చేసి ఘనంగా జన్మదిన వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమం లో కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు ఎద్దు సత్యం , వర్ధన్నపేట వ్యవసాయ మార్కెట్ చైర్మన్ నరుకుడు వెంకటయ్య, పిఏసిఎస్ చైర్మన్ కన్నయ్య , ఐనవోలు టెంపుల్ చైర్మన్ కమ్మగోని ప్రభాకర్ గౌడ్, కాంగ్రెస్ పార్టీ జిల్లా సీనియర్ నాయకులు పోషాల వెంకన్న గౌడ్ ల ఆధ్వర్యంలో కేకు కట్ చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలుపడం జరిగింది.



# అధికారుల కనుసన్నల్లోనే మట్టి దందా?

- అక్రమంగా “మొరం తరలింపు”
- పట్టించుకోని అధికారులు







ఖానాపురం మే24 (సాక్ష్యం న్యూస్ ) : వరంగల్ జిల్లా నర్సంపేట నియోజకవర్గంలోని ఖానాపురం మండలంలోని బుధరావుపేట,వజీనపెల్లి శివారు ప్రాంతాలలో అక్రమంగా మొరం తవ్వకాలు రాత్రి పగలు తేడా లేకుండా యథేచ్ఛగా కొనసాగుతున్నాయి. మట్టి వ్యాపారం చేసే కొందరు వ్యక్తులు ఇష్టారీతిగా మొరం తవ్వి విక్రయిస్తూ, చెట్లను నరికివేస్తూ పర్యావరణాన్ని విద్వంసం చేస్తున్నారు. మట్టి దందా వ్యవహారంలో కొంతమందితో మైనింగ్, రెవెన్యూ అధికారులు, పోలీస్ కిందిస్థాయి సిబ్బంది ప్రేక్షకపాత్ర వహిస్తున్నారనే సర్వత్రా ఆరోపణలు వినిపిస్తున్నాయి. మట్టి దందాలో 9మందిని గుర్తించిన పోలీసులు ఏప్రిల్ 20న ఖానాపురం తహశీల్ధార్ ముందు బైండోవర్ చేసి లక్ష రూపాయల పూచికత్తుపై విడుదల చేశారు. ఐనప్పటికి ఇటివల మరల అక్రమంగా మట్టి త్రవ్వకాలు జోరుగా సాగుతున్నాయి. అధికార యంత్రాంగం నామమాత్రంగా చర్యలు తీసుకున్నాం.మీ పని కానిచ్చేయండి అన్నట్టుగా అధికారుల వ్యవహారశైలి ఉందనిపిస్తోంది. అక్రమంగా మట్టి త్రవ్వకాలు జరుగుతున్నట్లుగా ప్రాథమిక సమాచారం అందినప్పటికి అటువైపుగా ఏశాఖ అధికారులైన వెళ్ళినట్లుగా లేకపోగా, ముందస్తు సమాచారం అందించి తాత్కలికంగా త్రవ్వకాలు నిలిపివేయండి అంటూ సమాచారం అందిస్తున్నట్లుగా పలువురు ఆరోపిస్తున్నారు.ఇటివల ఓరైతు పామాయిల్ తోటలకు మట్టి తరలిస్తున్నామని చెప్పి మట్టి స్మగ్లర్లు మట్టిని అక్రమంగా ఇతర గృహాలకు, ఓపెన్ ప్లాట్లకు తరలించి లక్షల్లో సొమ్ము చేసుకుంటున్నట్లు తెలిసింది. గతంలో గ్రీవెన్స్‌లో మట్టి స్మగ్లర్ల పైన జిల్లా కలెక్టర్‌కు ఫిర్యాదు చేసినా ఎటువంటి చర్యలు తీసుకోలేదని స్థానికులు విమర్శిస్తున్నారు. అడవి సమీపంలోని పోచారం గుట్ట వద్ద ఏపుగా పెరిగిన చెట్లను, అనేక వన్యప్రాణులకు ఆవాసమైన ఈ ప్రాంతాన్ని కొందరు మొరం మాఫియా ఇష్టారీతిగా నరికివేస్తున్నారు. పర్యావరణం దెబ్బతింటున్నప్పటికి రెవెన్యూ, మైనింగ్, పర్యావరణ అధికారులు, పోలీస్ కిందిస్థాయి సిబ్బంది స్మగ్లర్లతో కుమ్మక్కై తమకెందుకులే అన్నట్లు వ్యవహరిస్తున్నారని పలువురు ఆరోపిస్తున్నారు. గుట్టకు పెద్ద పెద్ద గుంతలు తవ్వి మొరం దొంగిలిస్తున్నా ఎవరికీ తెలియదన్నట్లు వ్యవహరిస్తున్న తీరు ఆశ్చర్యానికి గురిచేస్తోంది. రెవెన్యూ కార్యాలయం, పోలీస్ స్టేషన్ కు కూతవేటు దూరంలో టిప్పర్లతో మట్టిని తరలిస్తున్నా ఏ అధికారి పట్టించుకోకపోవడం పలువురు ఆందోళన వెలిబుచ్చుతున్నారు. ఇదే రహదారి వెంట మండల అధికారులు కార్యాలయాలకు వస్తుంటారు, అయినా ఎవరు పట్టించుకున్న పాపాన పోలేదు. ఒకవైపు ప్రభుత్వం కోట్ల రూపాయల ఖర్చుతో పచ్చని మొక్కలు నాటి పెంచుతుంటే , మరోవైపు మొరం మాఫియా చెట్లు నరికి పర్యావరణాన్ని దెబ్బతీస్తోంది. గతంలో దీనిపై ఫిర్యాదులు చేసినా స్మగ్లర్లు యథేచ్ఛగా తమ అక్రమ వ్యాపారాన్ని కొనసాగించడం చూసి పలువురు ఆశ్చర్యాన్ని వ్యక్తం చేస్తున్నారు.గతంలో గ్రీవెన్స్‌లో జిల్లా కలెక్టర్ సత్య శారదకు మట్టి దందాపై స్థానికులు వివరించారు. అందుకు స్పందించిన కలెక్టర్ మైనింగ్ ఏడీ, స్థానిక ఎంఆర్ఓ సర్వేకు ఆదేశించినా, ఈ రెండు శాఖల నుండి ఎలాంటి చర్యలకు పూనుకోకపోవడం పలు అనుమానాలకు తావిస్తోంది. భూములు, మొరం తవ్వకాలపై ఏడీ ఆధ్వర్యంలో సర్వే బృందంతో కొలతలు చేయించి, అడవి, అసైన్డ్ భూములను స్వాధీనం పరుచుకొని పూర్తిస్థాయి విచారణ జరపాలని పర్యావరణవేత్తలు స్థానికులు కోరుతున్నారు.

## కార్పొరేట్,
# మతోన్మాద విధానాలను తిప్పికొడతాం




- లేబర్ కోడ్స్ అమలును రాష్ట్రంలో అడ్డుకోవాలి
- కనీస వేతనాల పెంపులో శాస్త్రీయత లేదని సీఐటీయూ ఆగ్రహం

మెదక్, మే 24,(సాక్ష్యం న్యూస్ ):- కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న కార్పొరేట్, మతోన్మాద విధానాలను దేశ కార్మిక వర్గం ఐక్యంగా తిప్పికొడుతుందని సీఐటీయూ రాష్ట్ర అధ్యక్షులు చుక్క రాములు పేర్కొన్నారు. కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన లేబర్ కోడ్స్‌ను రాష్ట్రంలో అమలు చేయకుండా అసెంబ్లీలో తీర్మానం చేయాలని ఆయన డిమాండ్ చేశారు. సీఐటీయూ మెదక్ జిల్లా కమిటీ సమావేశం మెదక్‌లోని కేవల్ కిషన్ భవన్‌లో జిల్లా అధ్యక్షురాలు బాలమణి అధ్యక్షతన నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన చుక్క రాములు మాట్లాడుతూ, కేంద్రంలోని బీజేపీ నేతృత్వంలోని ఎన్‌డీఏ ప్రభుత్వం కార్మికుల హక్కులను పెట్టుబడిదారులకు కట్టబెడుతోందని విమర్శించారు. కార్మికులు పోరాడి సాధించుకున్న 29 కార్మిక చట్టాలను నాలుగు లేబర్ కోడ్స్‌గా మార్చి, కార్మిక వర్గంపై భారాన్ని మోపుతోందన్నారు.ఏప్రిల్ 1 నుంచి లేబర్ కోడ్స్ అమలుకు కేంద్ర ప్రభుత్వం గెజిట్ విడుదల చేసిందని, ఇవి కార్మికుల పాలిట ఉరి తాళ్లుగా మారతాయని ఆందోళన వ్యక్తం చేశారు. కార్మికుల హక్కుల కోసం పోరాడుతున్న వారిని అణచివేస్తున్నారని ఆరోపించారు. బీజేపీ విధానాలు దేశానికి ప్రమాదమని చెబుతున్న రాష్ట్ర ప్రభుత్వం, అదే లేబర్ కోడ్స్‌ను తెలంగాణలో ఎందుకు అమలు చేస్తోందని ప్రశ్నించారు. రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల ప్రకటించిన కనీస వేతనాల పెంపులో శాస్త్రీయత లేదని ఆయన విమర్శించారు. కనీస వేతనం నిర్ణయించేటప్పుడు కార్మిక కుటుంబాల కనీస అవసరాలను పరిగణలోకి తీసుకోవాలని, కానీ ప్రభుత్వం ఆ దిశగా ఆలోచించలేదన్నారు. రాష్ట్రాన్ని మూడు జోన్లుగా విభజించి వేతనాలను నిర్ణయించడం సరైంది కాదన్నారు. కాంట్రాక్ట్ లేబర్ జివో 11 ప్రకారం ప్రస్తుతం కార్మికులు రూ.13,098 నుంచి రూ.23,683 వరకు వేతనాలు పొందుతున్నప్పటికీ, ప్రభుత్వం ప్రకటించిన పెంపు గణనీయంగా లేదన్నారు. కార్మిక సంఘాలు, కనీస వేతనాల సలహా మండలి సిఫారసులను పరిగణలోకి తీసుకోవాలని, పెరిగిన ధరలు, 1948 కనీస వేతనాల చట్టం, డాక్టర్ అక్రాయిడ్ ఫార్ములా, సుప్రీంకోర్టు తీర్పులకు అనుగుణంగా కనీస వేతనాన్ని రూ.26 వేలుగా నిర్ణయించాలని డిమాండ్ చేశారు.మే 30న జరగనున్న సీఐటీయూ 56వ వ్యవస్థాపక దినోత్సవాన్ని పురస్కరించుకుని గ్రామాలు, పరిశ్రమలు, యూనియన్ కార్యాలయాల వద్ద సీఐటీయూ జెండా ఆవిష్కరణ కార్యక్రమాలు నిర్వహించాలని పిలుపునిచ్చారు. సామ్రాజ్యవాదం, మతోన్మాదం, లేబర్ కోడ్స్‌కు వ్యతిరేకంగా పోరాడాలని ప్రతిజ్ఞ చేయాలని కోరారు. ఈ సమావేశంలో చీ=ణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అడివయ్య, సీఐటీయూ జిల్లా కార్యదర్శి మల్లేశం, కోశాధికారి నర్సమ్మ, జిల్లా నాయకులు మహేందర్ రెడ్డి, నాగరాజు, బస్వరాజు, గౌరయ్య, సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

## హెచ్‌ఎంటీ నగర్‌లో రూ.40 లక్షల
## సిమెంట్ రోడ్డు పనులకు ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి శంకుస్థాపన



ఉప్పల్, మే 24 (సాక్ష్యం): హెచ్‌ఎంటీ నగర్‌లో రూ.40 లక్షల వ్యయంతో చేపట్టనున్న సిమెంట్ రోడ్డు నిర్మాణ పనులకు ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి శంకుస్థాపన చేశారు. స్థానిక ప్రజల అవసరాలను దృష్టిలో ఉంచుకుని అభివృద్ధి కార్యక్రమాలను వేగవంతంగా అమలు చేస్తున్నట్లు ఆయన తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ హెచ్‌ఎంటీ నగర్‌లో ఇప్పటికే రూ.70 లక్షలతో చేపట్టిన సిమెంట్ రోడ్డు నిర్మాణ పనులు పూర్తికి చేరుకున్నాయని తెలిపారు. వెంటనే మరో రూ.40 లక్షలతో అదనపు సిమెంట్ రోడ్డు పనులను ప్రారంభించడం జరిగిందన్నారు. ఇంకా కాలనీలో కొత్తగా వేయాల్సిన రోడ్లు ఏమైనా ఉంటే వెంటనే తమ దృష్టికి తీసుకురావాలని స్థానికులను కోరారు. హెచ్‌ఎంటీ నగర్ చెరువును ఖాళీ చేయించడం పట్ల కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రతినిధులు బుచ్చయ్య, రామ్ కోటేశ్వరరావు, యాదగిరి రెడ్డి, బాల్రెడ్డి నరసింహారెడ్డి, రామారావు, నరసింహ, వెంకటేశ్వర్లు, గోపాల్ రెడ్డి, వీరాంజనేయులు, సంతోష్, వెంకయ్య, నారాయణ బాబు, జగన్మోహన్ రెడ్డి, గంగారెడ్డి, కుమార్, బారాస నాయకులు సాయిజెన్ శేఖర్, మేకల ముత్యం రెడ్డి, మేడల మల్లికార్జున్ గౌడ్, కట్ట బుచ్చన్న గౌడ్, వనం జయరాజ్, నరసింహ, హనుమంతు, సుగుణాకర్ రావు, యాదయ్యతో పాటు పెద్ద సంఖ్యలో స్థానికులు పాల్గొన్నారు.

## సమన్వయ కమిటీ చైర్మన్‌ను
## సత్కరించిన మాజీ సర్పంచ్ అనంత ప్రసాద్

రాయపర్తి, మే 24, (సాక్ష్యం): మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు ఆశీస్సులతో బీఆర్ఎస్ పార్టీ రాయపర్తి మండల సమన్వయ కమిటీ చైర్మన్ గా ఎంపికైన ఎస్ఆర్ఆర్ ఫౌండేషన్ చైర్మన్ పరుపాటి శ్రీనివాస్ రెడ్డి ని తిర్మలాయపల్లి మాజీ సర్పంచ్ గజ వెల్లి అనంత ప్రసాద్ మర్యాదపూర్వకంగా కలిసి పూల బొకే ఇచ్చి శాలువాతో ఘనంగా సన్మానించారు. అనంతరం ప్రసాద్ మాట్లాడుతూ వివిధ గ్రామాల్లో సేవ కార్యక్రమం లో పాల్గొంటున్నా పరుపాటి శ్రీనివాస్ రెడ్డి పై ఆధారభిమానలు పెరుగుతున్నాయని కొనియాడారు. కుల మతాలకు అతీతంగా ఎస్ ఆర్ఆర్ ఫౌండేషన్ సేవాలాందించడం అభినందనీయం అన్నారు.



# చిలపల్లి వరుస చోరీల కేసులు ఛేదించిన మెదక్ పోలీసులు

- రూ.1.35 కోట్ల విలువైన బంగారం, వెండి వస్తువుల స్వాధీనం
- విలువైన ఆభరణాలు బ్యాంక్ లాకర్లలో భద్రపరచుకోవాలి: జిల్లా ఎస్పీ శ్రీనివాసరావు



**హైదరాబాద్,మే 24 (సాక్ష్యం):** మెదక్ జిల్లా పెద్దశంకరంపేట మండలం చిలపల్లి గ్రామంలో ఇటీవల సంచలనం సృష్టించిన వరుస చోరీల కేసులను జిల్లా పోలీసులు అత్యంత వేగంగా ఛేదించి నిందితులను అరెస్ట్ చేసినట్లు జిల్లా ఎస్పీ డి.వి. శ్రీనివాసరావు ఐపీఎస్ తెలిపారు. కేసుకు సంబంధించి రూ.1.35 కోట్ల విలువైన బంగారం, వెండి వస్తువులను స్వాధీనం చేసుకున్నట్లు వెల్లడించారు. ఈ మేరకు జిల్లా పోలీసు కార్యాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఎస్పీ వివరాలు వెల్లడిస్తూ, ఈ నెల 14వ తేదీ రాత్రి గ్రామంలోని తాళం వేసి ఉన్న ఐదు ఇండ్లను లక్ష్యంగా చేసుకుని దుండగులు చోరీలకు పాల్పడ్డారని తెలిపారు. తాళాలు పగులగొట్టి సుమారు 109 తులాలు 9 గ్రాముల బంగారు ఆభరణాలు, రెండున్నర కిలోల వెండి వస్తువులు, రూ.19 వేల నగదు అపహరించారని చెప్పారు. మరో ఇంట్లో మూడు తులాల బంగారం కూడా దొంగిలించారని పేర్కొన్నారు. ఘటనపై కేసులు నమోదు చేసిన పోలీసులు దీనిని ప్రతిష్టాత్మకంగా తీసుకుని ఐదు ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేశారని తెలిపారు. సాంకేతిక ఆధారాలు, గూఢచారి సమాచారంతో నిందితులను గుర్తించి రామాయంపేట సమీపంలో అరెస్ట్ చేసినట్లు చెప్పారు. వారి వద్ద నుంచి 929.7 గ్రాముల బంగారం, 1.7 కిలోల వెండి వస్తువులను స్వాధీనం చేసుకున్నట్లు వెల్లడించారు. ప్రధాన నిందితుడు జాదవ్ జైరాం నాయక్ అలియాస్ జెమ్లా నాయక్‌పై ఇప్పటికే పలు జిల్లాల్లో చోరీ కేసులు నమోదై ఉన్నాయని ఎస్పీ తెలిపారు. శంకరంపేట-ఏ పోలీస్ స్టేషన్ పరిధిలో నమోదైన ఐదు కేసులతో పాటు కామారెడ్డి, నిజామాబాద్ జిల్లాల్లో జరిగిన మరో 12 కేసుల్లో కూడా అతని ప్రమేయం ఉన్నట్లు విచారణలో తేలిందన్నారు. మొత్తం 17 కేసుల్లో నిందితుడి ప్రమేయం ఉన్నట్లు వెల్లడించారు. మరో ఇద్దరు నిందితులు పరారీలో ఉన్నారని, వారిని త్వరలో అరెస్ట్ చేస్తామని తెలిపారు. ఈ కేసును వేగంగా ఛేదించినందుకు బాధితులు రాములు, మాణిక్ రెడ్డి జిల్లా ఎస్పీతో పాటు దర్యాప్తు చేసిన పోలీసు సిబ్బందిని శాలువాలతో సన్మానించారు. బాధితుడు రాములు మాట్లాడుతూ దొంగిలించబడిన బంగారం తిరిగి లభిస్తుందని తాము ఊహించలేదని, పోలీసులు మొదటి నుంచి అండగా నిలిచి ధైర్యం చెప్పారని తెలిపారు. ఈ సందర్భంగా విశేషంగా కృషి చేసిన ఐదు ప్రత్యేక బృందాల పోలీసు సిబ్బందికి రివార్డులు, నగదు పురస్కారాలు అందజేశారు. ప్రజలు ఇళ్లకు తాళాలు వేసి బయటకు వెళ్లే ముందు స్థానిక పోలీసులకు సమాచారం ఇవ్వాలని, సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని, విలువైన బంగారు ఆభరణాలను బ్యాంక్ లాకర్లలో భద్రపరచుకోవాలని ఎస్పీ సూచించారు. అత్యవసర పరిస్థితుల్లో డయల్-100ను సంప్రదించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ విక్రాంత్ కుమార్ సింగ్, డీఎస్పీలు ప్రసన్న కుమార్, నరేందర్ గౌడ్, సీఐలు రేణుక రెడ్డి, జార్జ్, సందీప్ రెడ్డి, ఎస్ఐలు శంకర్, ప్రవీణ్ రెడ్డి, పోచయ్య, సీసీఎస్ బృందం, ఐటీ కోర్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# బాధిత కుటుంబానికి సహకారం

- 50 కేజీల బియ్యం, ఆయిల్ క్యాన్‌ను అందించిన ఎస్ఆర్ఆర్ ఫౌండేషన్ చైర్మన్



**రాయపర్తి, మే 24, (సాక్ష్యం):** పేదలు, నిస్సహాయులకు అండగా నిలవడమే మా ఫౌండేషన్ యొక్క నిరంతర ధ్యేయం అని ఎస్ఆర్ఆర్ ఫౌండేషన్ చైర్మన్, బీఆర్ఎస్ పార్టీ సమన్వయ కమిటీ చైర్మన్ పరుపాటి శ్రీనివాస్ రెడ్డి వివరించారు. వరంగల్ జిల్లా రాయపర్తి మండల కేంద్రంలో కొత్త రాయపర్తి కాలనీలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు గారే వెంకన్న ఇటీవల అనారోగ్యంతో మరణించగా రాష్ట్ర మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు ఆదేశాల మేరకు వారి కుటుంబ సభ్యులను పరామర్శించి, ఎస్ఆర్ఆర్ ఫౌండేషన్ తరపున 50 కేజీల బియ్యం, ఆయిల్ క్యాన్ ను ఎస్ఆర్ఆర్ ఫౌండేషన్ చైర్మన్, పరుపటి శ్రీనివాస్ రెడ్డి సహకారం చేయగా ఈ సహాయంను వారి కుటుంబ సభ్యులకు అందించిన రాయపర్తి మాజీ సర్పంచ్ గారే నర్సయ్య, వార్డ్ నెంబర్ లు గారే కళ్యాణివిష్ణు, గారే యకూబ్, పార్టీ ముఖ్య నాయకులు గారే బిక్షపతి, గారే ఎల్లయ్య, గారే మల్లయ్య, గారే వెంకన్న, గారే బాబు, గారే కుమార్ తదితరులు పాల్గొన్నారు..

# ప్రతి గ్రామంలో టిఆర్ఎస్ పార్టీ గద్దెలు నిర్మాణం చేయాలి



**భూపాలపల్లి మే 24 (సాక్ష్యం) న్యూస్** తెలంగాణ రక్షణ సేన పార్టీ వ్యవస్థాపక అధ్యక్షురాలు కలవకుంట్ల కవిత ఆదేశాల మేరకు భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని కాకతీయ ప్రెస్ క్లబ్ లో టిఆర్ఎస్ పార్టీ నాయకుల ప్రెస్ మీట్ నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రాష్ట్ర అబ్జర్వర్‌షఊడల అభిలాష్ గౌడ్ జిల్లా ఇన్చార్జి నరేష్ నేత హాజరైనారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భూపాలపల్లి జిల్లాలోని అన్ని గ్రామాలలో తెలంగాణ రక్షణ సేన పార్టీ గద్దెలు నిర్మాణం చేయాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు అలాగే రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ చేస్తున్న అవినీతిని ప్రజల్లోకి తీసుకెళ్లి వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో పార్టీ వ్యవస్థాపక అధ్యక్షురాలు కల్వకుంట్ల కవితను ముఖ్యమంత్రిగా చేయడమే లక్ష్యంగా ప్రతి కార్యకర్త పనిచేయాలని వారు పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో నియోజకవర్గ అబ్జర్వర్ అజయ్ రెడ్డి సీనియర్ నాయకులు వినోదు గోవర్ధన్ లడ్డ చుక్క రాజు విగ్నేష్ సన్నీ తదితరులు పాల్గొన్నారు.

# ప్రొఫెసర్ నాగేశ్వర్‌పై కేసులు ఎత్తివేయాలి: ఆర్ఎస్పి డిమాండ్

**వర్ధన్నపేట, మే 24,(సాక్ష్యం):** ప్రొఫెసర్ నాగేశ్వర్ మీద ఆంధ్ర ప్రదేశ్ లో కేసులు నమోదు కావడానికి రెవల్యూషనరీ సోషలిస్ట్ పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యులు వల్లందాస్ కుమార్ తీవ్రంగా ఖండించారు.ఆదివారం ఆయన పత్రిక ప్రకటన చేస్తూ జర్నలిస్టులు రాజకీయ విశ్లేష కుల మీద కేసులు పెట్టడం ప్రజాస్వామ్య స్ఫూర్తికి విరుద్ధమని అన్నారు. సాక్షి ఎడిటర్ ఆర్ ధనంజయ రెడ్డితోపాటు పలువురు జర్నలిస్టులపై ఇప్పటికే ఏపీ ప్రభుత్వం కక్ష పూరితంగా కేసులు పెట్టడమే కాకుండా ప్రొఫెసర్ నాగేశ్వర్ పై జనసేన నేతల ప్రొద్దబలంతో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో పోలీస్ స్టేషన్ లో కేసులు నమోదు చేయడం ఏమిటని ఆయన ప్రశ్నించారు. ప్రశ్నిస్తే నాశనం చేస్తామ అనే రాజకీయ గుండెజామా? మీకు నిజంగా ఒక మాట తప్పనిపిస్తే దానికి ఆధారం అడగండి రాజకీయంగా కౌంటర్ ఇవ్వండి. కానీ సోషల్ మీడియాలో అవమానించడం భయపెట్టడం ఇదేనా మీరు చెప్పే కొత్త రాజకీయ సంస్కృతి. ఒక రాజకీయ విశ్లేషకుడిగా ప్రొఫెసర్ నాగేశ్వర్ సంవత్సరాలుగా అధికారంలో ఉన్న వాళ్లను ప్రతిపక్షంలో ఉన్న వాళ్లను ప్రశ్నిస్తూనే వస్తున్నారు. చంద్రబాబును ప్రశ్నించారు. పవన్ కళ్యాణ్ ను ప్రశ్నించారు. కేసీఆర్ ను ప్రశ్నించారు. జగన్ ప్రశ్నించారు. రేవంత్ రెడ్డిని ప్రశ్నించారు. బిజెపిని ప్రశ్నలు అడిగారు. నాగేశ్వర్ నీతి నిజాయితీ కూడా మీకు గుర్తుకు రాలేదు. ఇప్పుడు ఒక మాట మీకు నచ్చలేదని ఆయన పై యుద్ధం ప్రకటించడం ప్రజాస్వామ్యాని కె సిగ్గుచేటని, ప్రశ్నించే గొంతుకలను కేసులతో మౌనం చేయాలని చూడడం ప్రమాదకరమని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రస్తుతం రాజకీయ పరిస్థితుల్లో ఏ పార్టీ ఎవరితో పొత్తు పెట్టుకుంటుందో ఎవరి పట్టులో ఉన్నారని, ఆంధ్ర ప్రదేశ్ ప్రజలకు తెలుసునని జనసేన నేతలకు ఆయన సూచించారు. ప్రొఫెసర్ నాగేశ్వర్ పై కేసులు ఎత్తివేయాలని ఏపీ ప్రభుత్వాన్ని ఆర్ ఎస్పీ రాష్ట్ర కమిటీ సభ్యులు వల్లందాస్ కుమార్ డిమాండ్ చేశారు.




# గిరిజన వీరుడు కొమురం భీం ఆశయాలు

నేటి తరానికి స్ఫూర్తిదాయకము ఎమ్మెల్యే జీఎస్సార్



**భూపాలపల్లి మే 24 (సాక్ష్యం) న్యూస్** ఆదివాసీల హక్కుల సాధన కోసం జీవితాంతం పోరాడి అమరుడైన గిరిజన వీరుడు కొమురం భీం ఆశయాలు నేటి తరానికి స్ఫూర్తిదాయకమని ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అన్నారు. ఆదివారం భూపాలపల్లి మున్సిపాలిటీ పరిధిలో బస్టాండ్ దగ్గర కొమురంభీం విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమంలో పాల్గొని విగ్రహాన్ని జెండా ఆవిష్కరించినారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఆదివాసీల ఆత్మగౌరవం,హక్కుల పరిరక్షణ కోసం కొమురం భీం చేసిన త్యాగాలను ఎప్పటికీ మరువలేమని తెలిపారు.ఆదివాసీ సమాజ అభ్యున్నతి కోసం రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి పనిచేస్తోందని,గిరిజన ప్రాంతాల్లో విద్య,వైద్యం,ఉపాధి,మౌలిక వసతుల అభివృద్ధికి ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తున్నామని ఎమ్మెల్యే పేర్కొన్నారు.యువత కొమురం భీం పోరాట స్ఫూర్తిని ఆదర్శంగా తీసుకుని సమాజ సేవలో ముందుండాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలోకాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు బట్టు కరుణాకర్ భూపాలపల్లి మున్సిపల్ చైర్మన్ బుర్ర కొమురయ్య గౌడ్ వైస్ చైర్మన్ అంబాల శ్రీనివాస్ భూపాలపల్లి టౌన్ ప్రెసిడెంట్ ఇస్లావత్ దేవన్ సింగరేణి ఆదివాసి సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు బొర్రా రాంబాబు జిల్లా ప్రధాన కార్యదర్శి నాగరాజు శ్రీనివాసు రవికుమార్ సంపత్ రంజిత్ కుమార్ ఈసం నవీన్ స్థానిక కౌన్సిలర్లు, ఆదివాసి నాయకులు,తదితరులు పాల్గొన్నారు.

## పులి గణేష్ గౌడ్ ఆధ్వర్యంలో

# పిసిసి అధ్యక్షుడి జన్మదిన వేడుక



**పాలకుర్తి మే24(సాక్ష్యం):** పాలకుర్తి ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీస్ లో పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్వి నీ రెడ్డి, పిసిసి వైస్ ప్రెసిడెంట్ అనుమాండ్ల ఝాన్సీ రాజేందర్ రెడ్డి ఆదేశాల మేరకు, కాంగ్రెస్ పార్టీ సిద్ధాంతకర్త, రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీని కార్యకర్తలను నాయకులను కంటికి రెప్పలా కాపాడుతూ,పార్టీలో మచ్చలేని నాయకుడు తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ పుట్టినరోజు సందర్భంగా కేక్ కట్ చేసి స్వీట్లు పంచి ఆనందోత్సవాల్లో పాల్గొన్న రాష్ట్ర కార్యదర్శి ఓ బి సి పులి గణేష్ గౌడ్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు రాపాక సత్యనారాయణ, చెన్నూరు సర్పంచి కారుపోతుల శ్రీనివాస్ గౌడ్ .ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ గద్దం యాక సోమయ్య, జలగం కుమార్, బీసీ సంక్షేమ సంఘం మండల అధ్యక్షులు సంఘీ వెంకన్న యాదవ్, సలేంద్ర శ్రీనివాస్ యాదవ సంఘం మండల అధ్యక్షులు, ఎండి సలీం మైనార్టీ మండల అధ్యక్షులు, బాలగని యాకయ్య గౌడ్ విస్నూరు సర్పంచ్, ముసుకు సుధాకర్ అయ్యంగారి పల్లి సర్పంచ్, నల్లమాస రమేష్, గాదపాక ఎల్లయ్య, గాయాల సారయ్య,పులి అశోకు, పులి రాజు, మూసుకు కుమారస్వామి తదితరులు పాల్గొన్నారు.

## పశువులతో

# పొంచి ఉన్న ప్రమాదాలు

పశు యజమానులకు కౌన్సిలింగ్స్ ఇవ్వాలి



**ఏటూరునాగారం, మే 24, (సాక్ష్యం) :** ఏటూరునాగారం మండల కేంద్రంలోని వైజంక్షన్ నుండి ఆర్టీసీ బస్టాండ్ వరకు ప్రధాన రహదారికి అడ్డంగా పశువులు పడుకుంటున్నాయి. కారణంగా గతంలో రహదారికి అడ్డంగా పడుకున్న పశువులు కనపడక వాటిని ఢీకొని డివైడర్ ల పై పడి తీవ్ర గాయాల పాలై పలువురు మృతి చెందిన ఘటనలు చోటు చేసుకున్నాయి. అప్పటి పోలీసు అధికారులు పశు యజమానులకు కౌన్సిలింగ్స్ ఇచ్చి పద్దతులు మార్చుకోవాలని హెచ్చరించారు. కొంత కాలం పాటించిన పశు యజమానులు అధికారులు బదలీ కావడంతో వారి పద్దతి యదావిదిగా కొనసాగుతుంది. దీని పై స్థానిక పోలీసు అధికారులు పశు యజమానులకు కౌన్సింగ్స్ ఇచ్చి వారి పశు సంతతిని ఇంటి ఆవరణంలోని దొడ్డిలో కట్టుకునేలా జగ్రత్త పడాలని లేదంటే పంచాయితి బందెల్ దొడ్డికి చేర్చి వారి పై పెనాల్టీ భారం వేసి చర్యలు తీసుకోవాలని మండల ప్రజలు కోరుచున్నారు. ఎలాంటి చర్యలు తీసుకోకపోవడంతో పశువులను రోడ్ల పైకి వదిలి ప్రమాదానికి కారకులు అవడమే కాకుండా బాదిత కుటుంబాల రోధనకు కారకులౌతున్నారని అధికారుల పని తీరు పై మండల ప్రజలు మండిపడుతున్నారు.

# ఆలస్యంతో అవకాశం కోల్పోయిన యూపీఎస్సీ అభ్యర్థులు


- వడ్డేపల్లి పింగిలి కళాశాలలో ఐదు నిమిషాల ఆలస్యం కావడంతో బోరున విలపించిన అభ్యర్థులు



**హనుమకొండ 24 మే (సాక్ష్యం)** ఆదివారం 24న రాష్ట్రవ్యాప్తంగా జరుగుతున్న యూపీఎస్సీ పరీక్షల్లో భాగంగా హనుమకొండ జిల్లా పింగిళి కళాశాలలో చాలామంది విద్యార్థులు సుమారు 10 నుంచి 12 మంది వివిధ కారణాల చేత రెండు మూడు నిమిషాల ఆలస్యంతో పరీక్షకు దూరమయ్యారు. కొత్తగూడెం నుంచి హనుమకొండ వరంగల్ నుండి పరీక్ష కేంద్రానికి చేరుకోవలసిన వారు ఉదయం ఎనిమిది గంటల నుంచి 9 గంటల వరకే కేంద్రంలోనికి అనుమతి ఉన్నదని పోలీస్ సిబ్బంది కాలేజీ వారు చెబుతున్నారు. పరీక్షలు 9:30 నుంచి 11:30 వరకు ఉన్నప్పటికీ 9 గంటల వరకే కేంద్రంలోనికి ప్రవేశ అనుమతి ఉన్నదని 9 నుంచి 9:30 వరకు రిజిస్ట్రేషన్ హాల్ టికెట్ వెరిఫికేషన్ మిగతా పరీక్ష అనుబంధ చెకింగ్ ఉంటుందని అర్థగంట ముందే గేట్ క్లోజ్ చేసి పరీక్ష ప్రాసెస్ చేస్తారని సిబ్బంది చెప్పారు. వివిధ ప్రాంతాల నుంచి రైలు మార్గంగా బస్సు మార్గంగా వచ్చే విద్యార్థులు తమకు ట్రైన్ లేట్ అయిందని బస్సు ఆలస్యంగా వచ్చిందని అందుచేత కేంద్రానికి చేరుకోవడం ఆలస్యమైందని ఎంత వేడుకున్న సిబ్బంది గేట్ తీయలేదు ఈ సంఘటన పరీక్ష రాస్తున్న విద్యార్థుల తల్లిదండ్రులను ఎంతగానో బాధించింది కానీ విద్యార్థులు కూడా నియమ నిబంధనలు పాటించి సమయానికి చేరుకుంటే బాగుండేదని అనుకుంటున్నారు. యువత తమ లక్ష్యాలను చేరుకునేందుకు సమయపాలన ముందస్తు ప్రణాళికలు చేసుకుంటే భవిష్యత్తులో ఏదైనా సాధించగలరని చిన్నతప్పిదం జీవితాన్ని మార్చేస్తుందని దీనినిబట్టి తేటతెల్లమవుతుంది ఇటువంటి సంఘటనలు పునరావృతం కాకుండా ఉండాలంటే భవిష్యత్తులో ముందస్తు ప్రణాళికలు రూపొందించుకొని మనం ఎంచుకునే మార్గాన్ని లక్ష్యం వైపు మళ్లించేందుకు ప్రయత్నాలు కొనసాగించాలి.

# యాదాద్రి పుణ్యక్షేత్రంలో నిత్యారాధనలు

- యాదగిరిగుట్టలో భక్తజన సందోహం





**యాదగిరి కొండ సాక్ష్యం న్యూస్..** పంచనారసింహులు కొలువై ఉన్న యాదాద్రి పుణ్యక్షేత్రంలో అదివారం భక్తజనుల ఆరాధనలు శాస్త్రోక్తంగా కొనసాగాయి.వరుస సెలవులు ఆదివారం సెలవురోజు కావడంతోయాదగిరిగుట్ట శ్రీలక్ష్మీ నరసింహ స్వామి ఆలయంలో భక్తుల రద్దీ పెరిగింది.ఉదయం నుంచే తమ కుటుంబ సభ్యులతో క్యూలైన్ల లో బారులు తీరిన భక్తులు..భక్తుల రద్దీ అధికంగా ఉండడంతో ఆలయ మాడవీధులు,కళ్యాణకట్ట, పుష్కరిణి, వ్రత మండపం, వాహనాల పార్కింగ్, ఘాట్ రోడ్డు పరిసరాలు భక్తులతో కిటకిటలాడుతున్నాయి.ధర్మ దర్శనం.రెండున్నర గంటల సమయం,ప్రత్యేక ప్రవేశ దర్శనం. గంటన్నర సమయం పడుతోంది.వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన భక్తులు క్షేత్రాన్ని సందర్శించి హరి, హరులను దర్శించుకున్నారు. భక్తులు తమ కుటుంబీకులతో కొండ కింద లక్ష్మీ పుష్కరిణిలో పుణ్యస్నానాలు ఆచరించి, సంకల్పం చేపట్టారు. పలువురు తలనీలాలు సమర్పించారు. శ్రీసత్యనారాయణస్వామి వ్రతాలు నిర్వహించి మొక్కులు తీర్చుకున్నారు. ఆదివారం వివిధ కైంకర్యాలలో 78,73,479/- ఆదాయం వచ్చినదని ఆలయ అధికారులు తెలిపారు.





# ఘనంగా టిపిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ జన్మదిన వేడుకలు

**మాడుగులపల్లి మే 24 సాక్ష్యం;** మాడ్గులపల్లి మండలం తోపుచర్ల గ్రామంలో ఆదివారం కాంగ్రెస్ నాయకులు గడ్డం పురుషోత్తం రెడ్డి నిర్వహించిన మైసమ్మ తల్లి పండుగ వేడుకలో మిర్యాలగూడ శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి,డీసీసీ అధ్యక్షులు పున్నా కైలాష్ నేత లు పాల్గొన్నారు. అనంతరం మిర్యాలగూడ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రతినిధులు,మండల నాయకులు, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలో కలిసి తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ జన్మదిన వేడుకలను అత్యంత ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి నాయకులతో కలిసి కేక్ కట్ చేసి,మహేష్ కుమార్ గౌడ్జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి, ప్రజా ప్రభుత్వ విజయాలను ప్రజల్లోకి తీసుకెళ్లడానికి టిపిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ నిరంతరం శ్రమిస్తున్నారని కొనియాడారు.ఆయన నిబద్ధత, నాయకత్వ పటిమ పార్టీ శ్రేణుల్లో కొత్త ఉత్సాహాన్ని నింపాయని పేర్కొన్నారు.నిరుపేదల సంక్షేమమే ధ్యేయంగా సాగుతున్న ఈ ప్రభుత్వంలో ఆయన పాత్ర ఎంతో కీలకమని చెప్పారు.భగవంతుడు మహేష్ కుమార్ గౌడ్ కు సంపూర్ణ ఆయురారోగ్యాలు ప్రసాదించాలని,ఆయన నాయకత్వంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్రంలో మరిన్ని విజయాలు సాధించాలని ఎమ్మెల్యే ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ లు, ప్రజా ప్రతినిధులు, వివిధ విభాగాల అధ్యక్షులు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, అనుబంధ సంఘాల ప్రతినిధులు, గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో కార్యకర్తలు పాల్గొన్నారు.




## మృతుని కుటుంబానికి గ్రామస్తులు, స్నేహితులు ఆర్థిక సహాయం



**మాడుగులపల్లి మే 24 సాక్ష్యం;**
మాడుగులపల్లి మండలంలోని తోపుచర్ల గ్రామానికి చెందిన నిమ్మల ప్రభాకర్ ఇటీవల అనారోగ్య కారణంతో మృతి చెందాడు. మృతుడిది నిరుపేద కుటుంబం మృతుడికి ఇద్దరు సంతానం ఒక కూతురు, కుమారుడు కావడంతో అతని కుటుంబానికి అండగా గ్రామస్తులు,అతని పదవ తరగతి స్నేహితులు అందరూ కలిసి మృతుడి యొక్క భార్య పిల్లలకు 2,13,500 ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ నన్నే బోయిన పార్వతమ్మ రమేష్(చంటి ),ఉపసర్పంచ్ వల్లెపు నరేష్,మాజీ సర్పంచ్ మంగ యాదయ్య,బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు పాలుట్ల బాబయ్య,మాల మహానాడు జిల్లా అధ్యక్షులు బోప్పని నగేష్,బిఆ ర్ఎస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు శ్యామ్ సుందర్ రెడ్డి,న న్నే బోయినా లింగయ్య,ఎస్ కే సర్దార్,బోప్పని నాగయ్య, బైరెడ్డి సైదిరెడ్డి,రాచూరి అంజయ్య,రాచూరి యాదయ్య,కేసాని చంటి, నాగిళ్ల లింగయ్య,పాంపాటి అంజి,నారా యణరెడ్డి,సతీష్, జోజి,తదితరులు పాల్గొన్నారు.

## ఐదేళ్లలో 5 లక్షల ఉద్యోగాలు

### ఓఆర్ఆర్ చుట్టూ 10 ఫార్మా విలేజ్‌లు



**హైదరాబాద్,మే 24 (సాక్ష్యం):**
2030 నాటికి తెలంగాణను ప్రపంచంలోని టాప్ 5 లైఫ్ సైన్సెస్ కేంద్రాలలో ఒకటిగా నిలబెట్టడమే లక్ష్యంగా రాష్ట్ర మంత్రిమండలి నెక్స్ట్‌జెన్ లైఫ్ సైన్సెస్ పాలసీకి ఆమోదం తెలిపింది. ఈ విధానం ద్వారా రాబోయే ఐదేళ్లలో 5 లక్షల కొత్త ఉ ద్యోగాలను కల్పించడంతో పాటు 25 బిలియన్ అమెరికా డాలర్ల పెట్టుబడులను ఆకర్షించాలని ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుంది. ఔటర్ రింగ్ రోడ్ చుట్టూ 10 ఫార్మా విలేజ్‌ల ఏర్పాటు, జీనోమ్ వ్యాలీ విస్తరణ, రూ. 1000 కోట్ల ఇన్నోవేషన్ ఫండ్, పరిశోధన రంగాలకు తయారీ రంగంతో సమానంగా ఆర్థిక ప్రోత్సాహకాలు అందించడం ఈ పాలసీ యొక్క ముఖ్య ఉద్దేశం.భారతదేశ ఫార్మా, బయోటెక్నాలజీ రాజధానిగా వెలుగొందుతున్న తెలంగాణ.. అంతర్జాతీయ స్థాయిలో మరో భారీ మైలురాయిని అధిగమించేందుకు సిద్ధమైంది. 2030 నాటికి ప్రపంచంలోని అత్యుత్తమ ఐదు లైఫ్ సైన్సెస్ హబ్‌లలో ఒకటిగా రాష్ట్రానికి స్థానం కల్పించడమే ధ్యేయంగా తెలంగాణ ప్రభుత్వం సరికొత్త ప్రణాళికను ఆవిష్కరించింది. ఈ మేరకు రాష్ట్ర మంత్రిమండలి అత్యంత ప్రతిష్టాత్మకమైన తెలంగాణ నెక్స్ట్‌జెన్ లైఫ్ సైన్సెస్ పాలసీకి అధికారికంగా ఆమోదముద్ర వేసింది. రాబోయే ఐదేళ్ల కాలంలో ఈ రంగం ద్వారా రాష్ట్రంలో అదనంగా 5 లక్షల నూతన ఉపాధి, ఉద్యోగ అవకాశాలను సృష్టించడమే ఈ విధానం యొక్క ప్రధాన సంకల్పం. కేవలం ఐదేళ్లలోనే దాదాపు 25 బిలియన్ అమెరికా డాలర్ల విదేశీ, స్వదేశీ పెట్టుబడులను ఆకర్షించేలా ఈ పాలసీని అత్యంత ఆకర్షణీయంగా రూపొందించారు. ఈ నూతన విధానం ప్రకారం.. రాష్ట్రంలో వికేంద్రీకృత, సమతుల్య, పర్యావరణహిత పారిశ్రామికాభివృద్ధికి ప్రభుత్వం శ్రీకారం చుట్టనుంది. ఇందులో భాగంగా హైదరాబాద్ ఔటర్ రింగ్ రోడ్డు చుట్టూ 1000 నుంచి 3 వేల ఎకరాల విస్తీర్ణంలో అత్యాధునిక వసతులతో కూడిన పది ఫార్మా విలేజ్‌లను ప్రభుత్వం త్వరలోనే నిర్మించనుంది. ఈ విలేజ్‌లలో క్లినికల్ పరిశోధనలు, డయాగ్నస్టిక్స్, అత్యాధునిక వైద్య చికిత్సలకు అవసరమైన ప్రపంచ స్థాయి మౌలిక సదుపాయాలను కల్పిస్తారు. అలాగే ఇప్పటికే ప్రపంచ గుర్తింపు పొందిన జీనోమ్ వ్యాలీని మరో 300 ఎకరాల విస్తీర్ణానికి పెంచాలని మంత్రిమండలి నిర్ణయించింది. పర్యావరణ పరిరక్షణకు పెద్దపీట వేస్తూ.. వ్యర్థాలను బయటకు వదలకుండా జీరో లిక్విడ్ డిశ్చార్జ్, నెట్ జీరో పద్ధతులతో గ్రీన్ ఫార్మాసిటీలను, కేంద్రీకృత వ్యర్థాల నిర్వహణ ప్లాంట్లను అభివృద్ధి చేయనున్నారు. ఈ విధానంలో సరికొత్త ఆవిష్కరణలను, స్టార్టప్‌లను ప్రోత్సహించేందుకు ప్రభుత్వం రూ. 100 కోట్ల ప్రారంభ నిధితో లైఫ్ సైన్సెస్ ఇన్నోవేషన్ ఫండ్‌ను పబ్లిక్-ప్రైవేట్ భాగస్వామ్యం కింద ఏర్పాటు చేస్తోంది. భవిష్యత్తులో ఈ నిధిని రూ. 1000 కోట్లకు పెంచనున్నారు. ఇప్పటివరకు కేవలం తయారీ యూనిట్లకే పరిమితమైన ఆర్థిక ప్రోత్సాహకాలను, ఇకపై రీసెర్చ్ అండ్ డెవలప్‌మెంట్ యూనిట్లకు కూడా వర్తింపజేయడం ఈ పాలసీలోని ఒక విప్లవాత్మక మార్పు. తదుపరి తరం సాంకేతికతలైన సెల్ అండ్ జీన్ థెరపీ, జ=xూా= టెక్నాలజీ, యాంటీబాడీ డ్రగ్ కాంజుగేట్స్ వంటి అత్యాధునిక వైద్య ఆవిష్కరణలకు తెలంగాణను ప్రపంచ కేంద్రంగా మార్చడమే దీని అంతిమ లక్ష్యం.పరిశ్రమలకు అవసరమైన నిపుణులైన మానవ వనరులను అందించేందుకు తెలంగాణ లైఫ్ సైన్సెస్ పాఠశాల ద్వారా ప్రత్యేక నైపుణ్య శిక్షణ కార్యక్రమాలను నిర్వహించనున్నారు. ఈ కేంద్రాలలో పరిశ్రమల అవసరాలకు తగ్గట్టుగా అభ్యర్థులను తీర్చిదిద్దుతారు. వ్యాపార నిర్వహణను మరింత సులభతరం చేసేందుకు, సింగిల్ విండో అనుమతుల వ్యవస్థ అయిన టీజీ ఐపాస్ ద్వారా నిర్ణీత కాలపరిమితిలోనే అన్ని రకాల అనుమతులు, డీమ్డ్ ఆమోదాలు లభించేలా చట్టాన్ని బలోపేతం చేశారు. అంతేకాకుండా, ఈ రంగంలో పెట్టుబడులు పెట్టే అర్హత గల సంస్థలకు స్టాంపు డ్యూటీ మినహాయింపు, విద్యుత్ సబ్సిడీలు, మూలధన పెట్టుబడి రాయితీలు, ఎస్జీఎస్టీ రీఇంబర్స్‌మెంట్ వంటివి ఈ నూతన పాలసీ ద్వారా తెలంగాణ సర్కార్ ప్రకటించింది.

## తెలంగాణకు రూ.9,968 కోట్లు

### గ్రామ పంచాయతీలకు నిధుల పండగ

**హైదరాబాద్,మే 24 (సాక్ష్యం):**
తెలంగాణకు కేంద్రం తీపి కబురు అందించింది. 16వ ఆర్థిక సంఘం ఐదేళ్ల కాలానికి (2026-31) రాష్ట్రానికి రూ.9,968 కోట్ల గ్రాంట్లను కేటాయించింది. గ్రామీణ జనాభా, వైశాల్యం ప్రాతిపదికన ఈ నిధుల కేటాయింపు జరిగింది. గ్రామ పంచాయతీలు, మండల, జిల్లా పరిషత్‌లలో మౌలిక వసతులు, తాగునీరు, పారిశు ద్ధ్యం తదితర ప్రజాసేవలకే వీటిని ఉ పయోగించాలని వేతనాలు, పెన్షన్లకు వాడరాదని కేంద్రం స్పష్టం చేసింది. నిధుల బదిలీ, వినియోగంలో పారదర్శకత కోసం ఆడిట్ నివేదికలు, ఇ-గ్రామ్‌స్వరాజ్ పోర్టల్ నమోదును తప్పనిసరి చేస్తూ కఠిన మార్గదర్శకాలను జారీ చేసింది.తెలంగాణలోని గ్రామీణ స్థానిక సంస్థల బలోపేతానికి కేంద్ర 16వ ఆర్థిక సంఘం భారీగా నిధులను కేటాయించింది. 2026-27 ఆర్థిక సంవత్సరం నుంచి 2030-31 వరకు ఐదేళ్ల కాలానికి గాను రాష్ట్రానికి రూ.9,968 కోట్లను నిర్దేశించింది. ఈ నిధుల వినియోగం, పర్యవేక్షణ, పారదర్శకతపై కేంద్ర ప్రభుత్వం స్పష్టమైన మార్గదర్శకాలను జారీ చేసింది. ఈ నిధులను కేవలం గ్రామ పంచాయతీలు, మండల, జిల్లా ప్రజా పరిషత్‌లలో మౌలిక సదుపాయాల అభివృద్ధి, తాగునీటి సరఫరా, పారిశుద్ధ్యం, వ్యర్థాల నిర్వహణ, గ్రామీణ రహదారులు, స్ట్రీట్ లైట్‌ల ఏర్పాటు వంటి ప్రజా సేవల కోసమే వినియోగించాలని కేంద్రం స్పష్టం చేసింది. అయితే ఈ గ్రాంట్లను ఎలాంటి పరిస్థితుల్లోనూ ప్రభుత్వ ఉద్యోగుల వేతనాలు, పెన్షన్ల చెల్లింపుల కోసం ఉపయోగించరాదని ఖచ్చితమైన నిబంధన విధించింది.నిధుల దుర్వినియోగానికి తావులేకుండా ఉండేందుకు కేంద్రం కఠినమైన పర్యవేక్షణ నిబంధనలను తెచ్చింది. ప్రతి స్థానిక సంస్థ ఎప్పటికప్పుడు తమ వ్యయ వివరాలను ప్రజలకు అందుబాటులో ఉంచాలని పేర్కొంది. త్రైమాసిక, వార్షిక పురోగతి నివేదికలను రాష్ట్ర ప్రభుత్వానికి నివేదించాలని, వాటి ఆధారంగా సమగ్ర నివేదికలను రాష్ట్రం కేంద్రానికి సమర్పించాలని ఆదేశించింది. ఆడిట్‌లో ఏవైనా లోపాలు గుర్తిస్తే తక్షణమే సరిదిద్దాలని, అవకతవకలు, నిధుల దుర్వినియోగం జరిగినట్లు తేలితే చట్టపరమైన కఠిన చర్యలు తీసుకోవాలని దీనిపై తగిన పరిపాలన ఉత్తర్వులు జారీ చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని ఆదేశించింది. ఐదేళ్ల కాలానికి ఆర్థిక సంఘం దేశం మొత్తానికి రూ.4,35,236 కోట్లను గ్రాంట్లుగా ప్రకటించింది. ఇందులో 80 శాతం నిధులు నేరుగా పంచాయతీలకు, 10 శాతం మండల పరిషత్‌లకు, మరో 10 శాతం జిల్లా పరిషత్‌లకు దక్కుతాయి. ఈ నిధులను ఏటా జూన్, అక్టోబర్ నెలల్లో రెండు విడతల్లో విడుదల చేస్తారు. అయితే మొత్తం నిధుల్లో 20 శాతం నిధుల విడుదలను పనితీరు ఆధారంగా కేంద్రం నిర్ణయిస్తుంది. రాష్ట్రాలు స్థానిక సంస్థలకు ఏ మేరకు ఆర్థిక వనరులు సమకూరుస్తున్నాయనే అంశంపై రాష్ట్ర పనితీరును, పన్నుల వసూళ్లు, సొంత ఆదాయ వనరుల పెంపుదల ఆధారంగా పంచాయతీల పనితీరును పరిగణనలోకి తీసుకుంటారు. 2026 నాటి అంచనాల ప్రకారం గ్రామీణ జనాభాకు 90 శాతం, రాష్ట్ర వైశాల్యానికి 10 శాతం వెయిటేజీ ఇచ్చారు. ఈ లెక్కన తెలంగాణ గ్రామీణ జనాభాకు 1.92 శాతం, వైశాల్యానికి 0.37 శాతం చొప్పున మొత్తం రూ.9,968 కోట్ల నిధులు దక్కాయి.మొదటి విడత నిధుల విడుదల కోసం రాష్ట్ర ప్రభుత్వం పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధికి కేటాయించిన బడ్జెట్ వివరాలతో పాటు, 2025-26 ఆర్థిక సంవత్సరం నాటి స్థానిక సంస్థల ఆడిట్ నివేదికలను సమర్పించాల్సి ఉంటుంది.

## అకాల వర్షాలతో ధాన్యం తడవకుండా కొనుగోలు పూర్తి చేయాలి

### - జిల్లా కలెక్టర్ ఖుష్బూ గుప్తా ఆదేశం



**మహబూబ్‌నగర్, మే 24 ( సాక్ష్యం బ్యూరో)**
జిల్లాలో కొనసాగుతున్న వరి ధాన్యం కొనుగోలు ప్రక్రియను వేగవంతంగా పూర్తి చేసి, అకాల వర్షాల వల్ల రైతుల ధాన్యం తడవకుండా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ఖుష్బూ గుప్తా అధికారులను ఆదేశించారు.ఆదివారం ఖమ్మం కలెక్టరేట్ నుంచి ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, హైదరాబాద్ నుంచి రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, రాష్ట్ర పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క, రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు తదితరులు అన్ని జిల్లాల కలెక్టర్లు, సంబంధిత శాఖల అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సమావేశంలో ప్యాడీ ప్రొక్యూర్‌మెంట్, ఈ నెల 25 నుంచి నిర్వహించనున్న ప్రజాపాలన--ప్రగతి ప్రణాళిక మహిళా సంక్షేమ కార్యక్రమాలపై సమీక్ష చేపట్టారు. రాష్ట్రవ్యాప్తంగా ధాన్యం కొనుగోళ్లు పది రోజుల్లోగా యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయాలని ఆదేశించారు. గోదాముల కొరత, లారీలు, హమాలీల సమస్యలు ఉన్న చోట వెంటనే పరిష్కార చర్యలు తీసుకోవాలని సూచించారు. రైతులకు కనీస మద్దతు ధర చెల్లింపులు వేగంగా అందేలా ట్యాబ్ ఎంట్రీలు, డేటా అప్‌డేషన్‌ను ఎప్పటికప్పుడు పూర్తి చేయాలని తెలిపారు. ఆదివారాల్లో కూడా చెల్లింపుల ప్రక్రియ కొనసాగుతోందని పేర్కొన్నారు. వర్షాలకు తడిసిన ధాన్యాన్ని కూడా ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని స్పష్టం చేశారు. ధాన్యం కొనుగోలు విషయంలో రైతులను ఇబ్బంది పెట్టే మధ్యవర్తులు, మిల్లర్లపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. తాలు, తరుగు పేరుతో రైతులను మోసం చేసే వారిని ఉపేక్షించబోమన్నారు. ఈ సీజన్‌లో తెలంగాణ రైతుల నుంచి రికార్డు స్థాయిలో ధాన్యం కొనుగోలు చేసి రూ.45 వేల కోట్లకు పైగా చెల్లింపులు జరుగుతున్నాయని తెలిపారు. పంటల అవశేషాలను కాల్చడం వల్ల వాతావరణ కాలుష్యం పెరగడమే కాకుండా నేల సారవంతత దెబ్బతింటుందని రైతులకు అవగాహన కల్పించాలని అధికారులను ఆదేశించారు. ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల షెడ్యూల్‌లో భాగంగా ఈ నెల 25 నుంచి నిర్వహించే మహిళా సంక్షేమ వారోత్సవాలను విజయవంతంగా నిర్వహించాలని సూచించారు. వీడియో కాన్ఫరెన్స్‌కు మహబూబ్‌నగర్ జిల్లా కలెక్టర్ క్యాంపు కార్యాలయం నుంచి జిల్లా కలెక్టర్ ఖుష్బూ గుప్తా, ఎస్పీ దరావత్ జానకి హాజరయ్యారు. అనంతరం జిల్లా అధికారులతో నిర్వహించిన సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ, కొనుగోలు కేంద్రాల వద్ద రైతులు వేచి ఉండే పరిస్థితులు లేకుండా చూడాలని సూచించారు. కొనుగోలు కేంద్రాల నుంచి వచ్చిన లారీలలోని ధాన్యాన్ని మిల్లర్లు వెంటనే దిగుమతి చేసుకోవాలని స్పష్టం చేశారు. అవసరమైన హమాలీలు, స్టోరేజ్ సౌకర్యాలను ముందుగానే సిద్ధం చేసుకోవాలని తెలిపారు. అన్‌లోడింగ్ సమస్యలు తలెత్తకుండా జిల్లా యంత్రాంగం కఠిన చర్యలు తీసుకుంటుందని హెచ్చరించారు. ఈ సమావేశంలో రెవెన్యూ అదనపు కలెక్టర్ జె.ఎల్.బి. హరిప్రియ, డీఆర్‌డీఓ నర్సింహులు, జిల్లా పౌర సరఫరాల అధికారి గంప శ్రీనివాస్, పౌర సరఫరాల సంస్థ డీఎం రవి నాయక్, ట్రాన్స్‌పోర్ట్ అధికారి రఘు, మిల్లర్ అసోసియేషన్ అధ్యక్షుడు అశోక్ తదితరులు పాల్గొన్నారు.

## హైదరాబాద్‌లో దారుణం


### సహజీవనం చేస్తున్న మహిళ నాలుక కోసేసిన ప్రియుడు



**హైదరాబాద్,మే 24 (సాక్ష్యం):**
హైదరాబాద్‌లోని కుషాయిగూడ పోలీస్ స్టేషన్ పరిధిలో సహజీవనం చేస్తున్న ఒక మహిళపై ఆమె ప్రియుడు అత్యంత క్రూరంగా దాడి చేసిన ఘటన కలకలం రేపింది. కుషాయిగూడకు చెందిన 50 ఏళ్ల మహిళ నవీన్ అనే వ్యక్తితో గత ఆరు నెలలుగా సహజీవనం చేస్తోంది. ఈ నెల 22న అర్ధరాత్రి ఇద్దరి మధ్య జరిగిన తీవ్ర వాగ్వాదంలో ఆగ్రహానికి గురైన నవీన్.. చాకుతో ఆమె నాలుకను కోసి అక్కడి నుంచి పారిపోయాడు. తీవ్ర రక్తస్రావమైన బాధితురాలిని స్థానికులు గాంధీ ఆసుపత్రికి తరలించగా.. వైద్యులు శస్త్రచికిత్స చేశారు. బాధితురాలి కుమార్తె ఫిర్యాదుతో పోలీసులు కేసు నమోదు చేశారు. హైదరాబాద్‌లోని కుషాయిగూడ పోలీస్ స్టేషన్ పరిధిలో దారుణ ఘటన వెలుగుచూసింది. గత ఆరు నెలలుగా తనతో కలిసి సహజీవనం చేస్తున్న ఒక మహిళపై ఆమె ప్రియుడు నరరూప రాక్షసుడిలా ప్రవర్తించాడు. ఇద్దరి మధ్య జరిగిన చిన్నపాటి వివాదంలో కోపోద్రిక్తుడై.. చాకుతో ఆమె నాలుకను కోసి పారిపోయాడు. ఈ ఘటన స్థానికంగా తీవ్ర కలకలం రేపింది. కుషాయిగూడ పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. కుషాయిగూడ ప్రాంతానికి చెందిన ఒక 50 ఏళ్ల మహిళ భర్త పదేళ్ల క్రితమే మరణించారు. అప్పటి నుంచి ఆమె ఒంటరిగానే జీవితాన్ని వెళ్లదీస్తోంది. ఈ క్రమంలోనే ఆమెకు దాదాపు ఆరు నెలల క్రితం నవీన్ అనే వ్యక్తితో పరిచయం ఏర్పడింది. ఆ పరిచయం కాస్తా సాన్నిహిత్యంగా మారడంతో ఇద్దరూ పరస్పర అంగీకారంతో గత ఆరు నెలలుగా ఒకే ఇంట్లో ఉంటూ సహజీవనం సాగిస్తున్నారు. కొన్నాళ్ల పాటు వీరి జీవితం ప్రశాంతంగానే సాగినప్పటికీ ఇటీవల కాలంలో ఇద్దరి మధ్య కొన్ని వ్యక్తిగత విషయాలపై మనస్పర్థలు తలెత్తాయి.ఈ నేపథ్యంలోనే ఈ నెల 22న అర్ధరాత్రి దాటిన తర్వాత నవీన్ సదరు మహిళ మధ్య ఇంట్లో మళ్లీ పాత గొడవ మొదలైంది. మాట మాట పెరిగి ఇద్దరి మధ్య తీవ్ర వాగ్వాదం చోటుచేసుకుంది. ఈ క్రమంలో తీవ్ర ఆగ్రహానికి, ఆవేశానికి లోనైన నవీన్ ఇంట్లో ఉన్న కూరగాయలు కోసే పదునైన చాకును తీసుకుని ఆమెపై దాడికి తెగబడ్డాడు. అంతటితో ఆగకుండా ఆమెను గట్టిగా పట్టుకుని చాకుతో ఆమె నాలుకను క్రూరంగా కోసేశాడు. మహిళ గట్టిగా కేకలు వేస్తూ రక్తపు మడుగులో కుప్పకూలిపోవడంతో నిందితుడు నవీన్ అక్కడి నుంచి తప్పించుకుని పారిపోయాడు. బాధితురాలి ఆర్తనాదాలు విన్న స్థానికులు, పొరుగువారు వెంటనే ఆమె ఇంటికి చేరుకుని రక్తపు మడుగులో ఉన్న ఆమెను చూసి దిగ్భ్రాంతికి గురయ్యారు. తక్షణమే ఆమెను సికింద్రాబాద్‌లోని ప్రభుత్వ గాంధీ ఆసుపత్రికి తరలించారు. సమాచారం అందుకున్న గాంధీ ఆసుపత్రి వైద్యుల బృందం ఆమెకు అత్యవసర శస్త్రచికిత్స నిర్వహించి ప్రాణాలు కాపాడారు. ప్రస్తుతం బాధిత మహిళ ఐసీయూలో చికిత్స పొందుతూ నిలకడగా కోలుకుంటోందని వైద్యులు వెల్లడించారు. ఈ ఘటనపై సమాచారం అందుకున్న బాధితురాలి కుమార్తె కుషాయిగూడ పోలీస్ స్టేషన్‌లో రాతపూర్వకంగా ఫిర్యాదు చేశారు. ఆమె ఫిర్యాదు మేరకు నిందితుడు నవీన్‌పై హత్యాయత్నం, తీవ్రంగా గాయపరచడం వంటి వివిధ సెక్షన్ల కింద కేసు నమోదు చేసినట్లు పోలీసులు తెలిపారు. పరారీలో ఉన్న నిందితుడి కోసం పోలీసులు ప్రత్యేక బృందాలతో గాలింపు చర్యలు ముమ్మరం చేశారు.

## నారాయణఖేడ్‌లో దారుణం

### ప్రియుడితో కలిసి భర్తను చంపి, జేసీబీతో పూడ్చిపెట్టిన భార్య



**హైదరాబాద్,మే 24 (సాక్ష్యం):**
సంగారెడ్డి జిల్లా నారాయణఖేడ్ మండలం గంగాపూర్‌లో వివాహేతర సంబంధం కారణంగా జరిగిన ఒక దారుణ హత్య తీవ్ర కలకలం సృష్టించింది. స్థానిక ఆసుపత్రిలో నర్సుగా పనిచేసే కల్పన అనే మహిళ తన ప్రియుడు చింటూతో కలిసి భర్త ముత్యంరెడ్డిని అత్యంత క్రూరంగా హత్య చేసింది. అనంతరం మృతదేహాన్ని జేసీబీ సహాయంతో గ్రామ శివారులో పూడ్చిపెట్టి భర్త కనిపించడం లేదంటూ పోలీసులకు ఫిర్యాదు చేసి డ్రామాలు ఆడింది. మిస్సింగ్ కేసుగా దర్యాప్తు ప్రారంభించిన పోలీసుల విచారణలో నిందితురాలి గుట్టు రట్టయింది. హత్య జరిగిన 9 రోజుల తర్వాత మృతదేహాన్ని వెలికితీసి పోలీసులు నిందితులను అరెస్ట్ చేశారు.సంగారెడ్డి జిల్లాలో మానవ సంబంధాలను మంటగలిపే ఒక ఘోర ఘటన వెలుగుచూసింది. పరాయి మగాడి మోజులో కట్టుకున్న భర్తనే కడతేర్చిందో భార్య. వివాహేతర సంబంధానికి భర్త అడ్డుగా ఉన్నాడనే కారణంతో ప్రియుడితో కలిసి భర్తను చంపేసి శవాన్ని జేసీబీతో పూడ్చిపెట్టిన ఉదంతం నారాయణఖేడ్ మండలం గంగాపూర్ గ్రామంలో తీవ్ర సంచలనం సృష్టించింది. ఈ దారుణానికి సంబంధించిన వివరాలు ఆలస్యంగా వెలుగులోకి రాగా.. స్థానికంగా చర్చనీయాంశంగా మారింది.పోలీసుల కథనం ప్రకారం.. గంగాపూర్ గ్రామానికి చెందిన ముత్యంరెడ్డికి, కల్పన అనే మహిళతో కొన్నేళ్ల క్రితం వివాహం జరిగింది. కల్పన నారాయణఖేడ్ పట్టణంలోని ఒక ప్రముఖ ప్రైవేట్ ఆసుపత్రిలో నర్సుగా విధులు నిర్వర్తిస్తోంది. వీరి కాపురం కొన్నాళ్ల పాటు ఎంతో సజావుగా సంతోషంగా సాగింది. అయితే ఆసుపత్రి విధులు, బయటి పరిచయాల నేపథ్యంలో కల్పనకు చింటూ అనే మరో వ్యక్తితో పరిచయం ఏర్పడింది. ఆ పరిచయం కాస్తా క్రమంగా వారి మధ్య వివాహేతర సంబంధానికి దారితీసింది. భర్త ఇంట్లో లేని సమయంలో, డ్యూటీ నెపంతో కల్పన తన ప్రియుడు చింటూతో రహస్యంగా కలుస్తూ ఉండేది. కొన్నాళ్లకు వీరి వ్యవహారం భర్త ముత్యంరెడ్డికి తెలిసింది. దీంతో భార్యాభర్తల మధ్య గొడవలు ప్రారంభమయ్యాయి. తమ విచ్చలవిడితనానికి భర్త ముత్యంరెడ్డి పెద్ద అడ్డుగోడగా మారాడని భావించిన కల్పన.. అతడిని ఎలాగైనా సరే అడ్డులేకుండా చేయాలని కంత్రీ ప్లాన్ వేసింది. ఈ ప్లాన్ ప్రకారం ఒకరోజు రాత్రి ప్రియుడు చింటూ సహాయంతో ముత్యంరెడ్డిపై దాడి చేసి అత్యంత దారుణంగా ఊపిరాడకుండా చేసి చంపేశారు. అనంతరం ఎవరికీ ఎలాంటి అనుమానం రాకుండా ఉ ండేందుకు అర్ధరాత్రి వేళ గ్రామ శివారులోకి మృతదేహాన్ని తరలించారు. అక్కడ ముందే ప్లాన్ చేసుకున్న ప్రకారం ఒక జేసీబీ వాహనాన్ని రప్పించి పెద్ద గొయ్యి తీయించి అందులో ముత్యంరెడ్డి శవాన్ని వేసి పూడ్చిపెట్టారు. ఈ ఘోరం జరిగిన మరుసటి రోజు నుంచి కల్పన ఏమీ తెలియనట్లుగా కొత్త నాటకానికి తెరలేపింది. తన భర్త హఠాత్తుగా కనిపించకుండా పోయాడని బంధువులు, స్నేహితుల ఇళ్లలో వెతికినా ఆచూకీ లభించలేదంటూ ఏడుస్తూ వెళ్లి నారాయణఖేడ్ పోలీస్ స్టేషన్‌లో స్వయంగా ఫిర్యాదు చేసింది. కేసు నమోదు చేసుకున్న పోలీసులు ప్రాథమిక విచారణ ప్రారంభించారు. అయితే కల్పన ప్రవర్తన, ఆమె ఫోన్ కాల్ డేటా పరిశీలించిన పోలీసులకు ఆమెపై తీవ్ర అనుమానం వ్యక్తమైంది. పోలీసులు తమదైన శైలిలో కల్పనను, ఆమె ప్రియుడు చింటూను అదుపులోకి తీసుకుని విచారించడంతో అసలు నిజం బయటపడింది. హత్య జరిగిన సరిగ్గా 9 రోజుల తర్వాత నిందితులు చూపించిన స్థలానికి వెళ్లి పోలీసులు, రెవెన్యూ అధికారుల సమక్షంలో ముత్యంరెడ్డి మృతదేహాన్ని తవ్వి బయటకు తీశారు. క్లూస్ టీమ్ ఆధారాలు సేకరించిన అనంతరం శవపరీక్ష నిమిత్తం ఆసుపత్రికి తరలించారు. నిందితులిద్దరిపై హత్య కేసు, సాక్ష్యాల గుర్తుల మాయం కేసు నమోదు చేసి కటకటాల వెనక్కి నెట్టినట్లు నారాయణఖేడ్ పోలీసులు తెలిపారు.

## తెలంగాణలో వడదెబ్బతో ఒక్కరోజే 51 మంది మృతి

### 3 రోజుల్లో 107 మంది.. వరంగల్‌లోనే 23 మంది..!

**హైదరాబాద్,మే 24 (సాక్ష్యం):**
తెలంగాణలో వడదెబ్బతో చనిపోతున్న వారి సంఖ్య భారీగా పెరిగిపోవడం తీవ్ర ఆందోళనకు గురి చేస్తోంది. శనివారం ఒక్కరోజే రాష్ట్రవ్యాప్తంగా 51 మంది వడదెబ్బతో ప్రాణాలు కోల్పోవడం సంచనలం రేపుతోంది. ఇందులో ఒక్క ఉమ్మడి వరంగల్ జిల్లాలోనే 23 మంది చనిపోవడం గమనార్హం. భారీగా నమోదవుతున్న ఉష్ణోగ్రతల నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసింది. వడదెబ్బ మృతుల పరిహారాన్ని కూడా భారీగా పెంచింది.ఈసారి వేసవి కాలంలో తెలంగాణ రాష్ట్రం కకావికలవుతోంది. కేవలం తెలంగాణ మాత్రమే కాకుండా యావత్ భారత్‌లోని అన్ని రాష్ట్రాల్లో గరిష్ఠ ఉష్ణోగ్రతలు నమోదవుతున్నాయి. రికార్డు స్థాయిలో నమోదవుతున్న ఉ ష్ణోగ్రతలతో ప్రజలు.. తట్టుకోలేక పోతున్నారు. భానుడి భగభగలకు ఇళ్ల నుంచి బయటికి రావాలంటేనే జనం జంకుతున్నారు. ఏదో అత్యవసరాల కోసం మధ్యాహ్నం పూట బయటికి వచ్చిన వారు.. వడదెబ్బ తగిలి అస్వస్థతకు గురి కావడం.. మరికొందరు ప్రాణాలు విడుస్తుండటం తీవ్ర భయాందోళనలకు గురి చేస్తోంది. ఈ నేపథ్యంలోనే రాష్ట్రంలో ఇటీవల వడదెబ్బతో చనిపోతున్న వారి సంఖ్య పెరుగుతుండగా.. అది శనివారం రోజున తీవ్ర స్థాయికి చేరుకుంది. మరోవైపు.. గతంలో వడదెబ్బ తాకి చనిపోయిన వారికి ప్రభుత్వం రూ.50 వేలు పరిహారం అందించగా.. దాన్ని ఈ సారి రూ.4 లక్షలకు పెంచినట్లు ఇప్పటికే మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి వెల్లడించారు. శనివారం నాడు ఒక్కరోజే తెలంగాణ వ్యాప్తంగా వివిధ ప్రాంతాల్లో 51 మంది వడదెబ్బ బారిన పడి మరణించడం సంచలనంగా మారింది. అత్యధికంగా ఉమ్మడి వరంగల్ జిల్లాలో 23 మంది వడదెబ్బకు పిట్టల్లా రాలి మృతి చెందారు. మరోవైపు.. ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో 11 మంది.. ఖమ్మంలో మరో ఏడుగురు.. ఆదిలాబాద్ జిల్లాలో ఐదుగురు, నల్గొండ జిల్లాలో ఐదుగురు ప్రాణాలు కోల్పోయినట్లు అధికారిక లెక్కలు చెబుతున్నాయి. అందులో ఒకరు సరస్వతి అంత్య పుష్కరాలకు వెళ్లి.. అక్కడే వడదెబ్బకు గురై చనిపోయినట్లు తెలుస్తోంది.తెలంగాణలో గత 3 రోజుల్లో 107 మంది చనిపోయినట్లు గణాంకాలు వెల్లడిస్తున్నాయి. మరోవైపు.. శనివారం రోజున రాష్ట్రంలోని 32 జిల్లాల్లో 40 డిగ్రీల నుంచి 46 డిగ్రీల మధ్య గరిష్ఠ ఉ ష్ణోగ్రతలు నమోదైనట్లు తెలుస్తోంది. ఇక.. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, జగిత్యాల, సూర్యాపేట, ఖమ్మం, మంచిర్యాల, ములుగు, కొమురం భీం జిల్లాలో 46 డిగ్రీలపైనే ఉష్ణోగ్రతలు నమోదు అయ్యాయి.ఇక.. ఈ నెల 27వ తేదీ వరకు తెలంగాణలో భారీగా ఉష్ణోగ్రతలు నమోదు అయ్యే అవకాశాలు ఉన్నాయని.. వాతావరణ శాఖ అధికారులు హెచ్చరికలు చేశారు. భీకరమైన వడగాల్పులు కూడా వీచే అవకాశం ఉందని తెలిపింది. ఉత్తర తెలంగాణ జిల్లాలైన కరీంనగర్, పెద్దపల్లి, ములుగు, హనుమకొండ, వరంగల్, భూపాలపల్లి జిల్లాలతోపాటు.. ఖమ్మం, నల్గొండ, సూర్యాపేటలో హీట్ వేవ్ వచ్చే అవకాశం ఉందని పేర్కొంది. భీకరమైన ఎండల నేపథ్యంలో ప్రజలు అత్యవసరం అయితే తప్ప బయటకు రావొద్దని అధికారులు, డాక్టర్లు సూచనలు చేస్తున్నారు. చిన్న పిల్లలు, వృద్ధులు, గర్భిణీలు మరింత జాగ్రత్తగా ఉండాలని వెల్లడించారు.



# ప్లే ఆఫ్స్‌కు రాజస్థాన్ రాయల్స్!

ఐపీఎల్ 2026 సీజన్‌లో రాజస్థాన్ రాయల్స్ ప్లే ఆఫ్స్‌కు అర్హత సాధించింది. ఆదివారం వాంఖడే మైదానం వేదికగా ముంబై ఇండియన్స్‌తో జరిగిన డూ ఆర్‌డై మ్యాచ్‌లో సమష్టిగా రాణించిన రాజస్థాన్ రాయల్స్ 30 పరుగుల తేడాతో గెలుపొందింది. ఈ విజయంతో 16 పాయింట్స్‌తో నాలుగో స్థానంలో నిలిచి టోర్నీలో ముందడుగు వేసింది. దాంతో పంజాబ్ కింగ్స్, కోల్‌కతా నైట్‌రైడర్స్, ఢిల్లీ క్యాపిటల్స్ టోర్నీ నుంచి నిష్క్రమించాయి. మే 27న ముల్లాన్‌పూర్ వేదికగా జరిగే ఎలిమినేటర్‌లో సన్‌రైజర్స్ హైదరాబాద్‌తో రాజస్థాన్ రాయల్స్ అమీతుమీ తేల్చుకోనుంది. మరోవైపు ముంబై ఇండియన్స్ ఓటమితో ఈ సీజన్‌ను ముగించింది. 14 మ్యాచ్‌ల్లో 4 విజయాలు మాత్రమే సాధించి 9వ స్థానంలో నిలిచింది. ఈ మ్యాచ్‌లో ముందుగా బ్యాటింగ్ చేసిన రాజస్థాన్ రాయల్స్ నిర్ణీత 20 ఓవర్లలో 8 వికెట్లకు 205 పరుగులు చేసింది. జోఫ్రా ఆర్చర్(15 బంతుల్లో ఫోర్, 3 సిక్స్‌లతో 32), యశస్వి జైస్వాల్(17 బంతుల్లో ఫోర్, 3 సిక్స్‌లతో 27), దసన్ షనక(15 బంతుల్లో 3 సిక్స్‌లతో 29), రవీంద్ర జడేజా(11 బంతుల్లో 3 ఫోర్లతో 19 నాటౌట్) రాణించారు. ముంబై ఇండియన్స్ బౌలర్లలో దీపక్ చాహర్, శార్దూల్ ఠాకూర్ రెండేసి వికెట్లు తీయగా.. విల్ జాక్స్, అల్లా ఘజన్‌ఫర్, కార్బిన్ బోష్ తలో వికెట్ తీసారు.అనంతరం ముంబై ఇండియన్స్ 20 ఓవర్లలో 9 వికెట్లకు 175 పరుగులే చేసి ఓటమిపాలైంది.

సూర్యకుమార్ యాదవ్(43 బంతుల్లో 3 ఫోర్లు, 4 సిక్స్‌లతో 60) హాఫ్ సెంచరీతో రాణించగా.. విల్ జాక్స్(18 బంతుల్లో 3 ఫోర్లు, 2 సిక్స్‌లతో 33), హార్దిక్ పాండ్యా(15 బంతుల్లో 3 ఫోర్లు, 2 సిక్స్‌లతో 34) దూకుడుగా ఆడారు. రాజస్థాన్ రాయల్స్ బౌలర్లలో జోఫ్రా ఆర్చర్(3/17) మూడు వికెట్లు తీయగా.. నంద్రే బర్గర్(2/43), యశ్‌రాజ్ పుంజా(2/44), బ్రిజేష్ శర్మ(2/26) రెండేసి వికెట్లు పడగొట్టారు. ఆల్‌రౌండ్ ప్రదర్శనతో ఆర్చర్ రాజస్థాన్‌ను గెలిపించాడు.

206 పరుగుల లక్ష్యఛేదనలో ముంబై ఇండియన్స్‌కు ఆరంభంలోనే గట్టి షాక్ తగిలింది. జోఫ్రా ఆర్చర్ వేసిన తొలి ఓవర్‌లోనే రోహిత్ శర్మ(0) డకౌట్ కాగా.. అతని మరుసటి ఓవర్‌లో నమన్ ధీర్(6) క్లీన్ బౌల్డ్ అయ్యాడు. ఇక నంద్రే బర్గర్ వేసిన మూడో ఓవర్‌లో ర్యాన్ రికెల్టన్(12) క్యాచ్ ఔట్‌గా వెనుదిరగ్గా.. బ్రిజేష్ శర్మ ధాటికి తిలక్ వర్మ(3) పెవిలియన్ చేరాడు. దాంతో పవర్ ప్లేలోనే ముంబై ఇండియన్స్ 4 వికెట్లు కోల్పోయి పీకల్లోతు కష్టాల్లో పడింది. ఈ పరిస్థితుల్లో సూర్యకుమార్ యాదవ్, విల్ జాక్స్ జట్టును ఆదుకున్నారు. దూకుడుగా ఆడిన సూర్య 32 బంతుల్లో హాఫ్ సెంచరీ పూర్తి చేసుకున్నాడు. హాఫ్ సెంచరీ దిశగా సాగిన విల్ జాక్స్(33)ను రాజ్ పుంజా పెవిలియన్ చేర్చాడు. దాంతో ఐదో వికెట్‌కు నమోదైన 63 పరుగుల కీలక భాగస్వామ్యానికి తెరపడింది. సూర్యకుమార్ యాదవ్ ఆచితూచి ఆడినా.. క్రీజులోకి వచ్చిన హార్దిక్ పాండ్యా దూకుడుగా ఆడాడు. కానీ అతని జోరుకు ఆర్చర్ బ్రేక్ వేసాడు. ఆ వెంటనే కార్బిన్ బోష్(2) కూడా ఔటవ్వడంతో రాజస్థాన్ రాయల్స్‌కు మూమెంటమ్ లభించింది. ఆ తర్వాత సూర్యకుమార్ యాదవ్, దీపక్ చాహర్ కూడా వెనుదిరగడంతో రాజస్థాన్ విజయం ఖాయమైంది.

# కేకేఆర్‌పై ఢిల్లీ ఘన విజయం!

ఐపీఎల్ 2026 సీజన్‌ను ఢిల్లీ క్యాపిటల్స్ విజయంతో ముగించింది. కోల్‌కతా వేదికగా ఆదివారం జరిగిన నామమాత్రపు మ్యాచ్‌లో సమష్టిగా రాణించిన ఢిల్లీ క్యాపిటల్స్ 40 పరుగుల తేడాతో కోల్‌కతా నైట్‌రైడర్స్(కేకేఆర్)ను ఓడించింది.

మధ్యాహ్నం జరిగిన మ్యాచ్‌లో రాజస్థాన్ రాయల్స్‌ను ముంబై ఇండియన్స్‌ను ఓడించడంతో ఈ మ్యాచ్‌కు విలువ లేకుండా పోయింది. 16 పాయింట్లతో రాజస్థాన్ రాయల్స్ ప్లే ఆఫ్స్‌కు అర్హత సాధించగా.. పంజాబ్ కింగ్స్, ఢిల్లీ క్యాపిటల్స్, కేకేఆర్ టోర్నీ నుంచి నిష్క్రమించాయి.ఈ నామమాత్రపు మ్యాచ్‌లో ఢిల్లీ క్యాపిటల్స్ ఆల్‌రౌండ్ ప్రదర్శనతో ఆకట్టుకుంది. ఈ మ్యాచ్‌లో ముందుగా బ్యాటింగ్ చేసిన ఢిల్లీ క్యాపిటల్స్ 20 ఓవర్లలో 5 వికెట్లకు 203 పరుగులు చేసింది. కేఎల్ రాహుల్(30 బంతుల్లో 5 ఫోర్లు, 4 సిక్స్‌లతో 60) హాఫ్ సెంచరీతో రాణించగా.. కెప్టెన్ అక్షర్ పటేల్(25 బంతుల్లో 3 ఫోర్లు, 2 సిక్స్‌లతో 39), డేవిడ్ మిల్లర్(19 బంతుల్లో 3 సిక్స్‌లతో 28) విలువైన పరుగులు చేశారు. కేకేఆర్ బౌలర్లలో సౌరభ్ దూబే(2/28) రెండు వికెట్లు తీయగా.. అనుకుల్ రాయ్, సునీల్ నరైన్, వరుణ్ చక్రవర్తి తలో వికెట్ తీసారు. అనంతరం కోల్‌కతా నైట్‌రైడర్స్ 18.4 ఓవర్లలో 163 పరుగులకు కుప్పకూలింది. కెప్టెన్ అజింక్యా రహానే(39 బంతుల్లో 4 ఫోర్లు, 4 సిక్స్‌లతో 63) హాఫ్ సెంచరీతో రాణించగా.. మిగతా బ్యాటర్లు దారుణంగా విఫలమయ్యారు. రోవ్‌మన్ పోవెల్(21 బంతుల్లో 3 ఫోర్లు, సిక్స్‌తో 29) కాస్త పోరాడినా ఫలితం లేకపోయింది. రింకూ సింగ్(0) గోల్డెన్ డక్‌గా వెనుదిరిగాడు. ఢిల్లీ క్యాపిటల్స్ బౌలర్లలో లుంగి ఎంగిడి (3/27), కుల్దీప్ యాదవ్(3/29) మూడేసి వికెట్లతో.. మిచెల్ స్టార్క్(2/26) రెండు వికెట్లతో కేకేఆర్ పతనాన్ని శాసించాడు. అక్షర్ పటేల్‌కు ఒక వికెట్ దక్కింది.204 పరుగుల భారీ లక్ష్యఛేదనలో కేకేఆర్‌కు మెరుగైన ఆరంభమే లభించింది. దూకుడుగా ఆడే క్రమంలో ఫిన్ అలెన్(13 బంతుల్లో 3 ఫోర్లు, సిక్స్‌తో 20) వెనుదిరిగినా.. అజింక్యా రహానే చెలరేగాడు. మనీష్ పాండేతో కలిసి దూకుడుగా ఆడాడు. కానీ వరుస ఓవర్లలో కేకేఆర్ మనీష్ పాండే, కామెరూన్ గ్రీన్, అజింక్యా రహానే వికెట్లు కోల్పోయింది. ఈ పరిస్థితుల్లో బాధ్యతాయుతంగా ఆడాల్సిన రింకూ సింగ్.. కుల్దీప్ యాదవ్ బౌలింగ్‌లో గోల్డెన్ డక్‌గా వెనుదిరిగాడు. హాఫ్ సెంచరీ హీరో అజింక్యా రహానే, రింకూ సింగ్‌లు వరుస బంతుల్లో ఔటవ్వడంతో కేకేఆర్ తీవ్ర ఒత్తిడికి లోనైంది. రింకూ బాధ్యతాయుతంగా ఆడి ఉంటే ఫలితం మరోలా ఉండేది. ఈ ఓటమితో కేకేఆర్ ఈ సీజన్‌ను 7వ స్థానంతో ముగించింది. 14 మ్యాచ్‌ల్లో 6 విజయాలు, ఒక మ్యాచ్ రద్దుతో 13 పాయింట్స్ మాత్రమే సాధించింది. మరోవైపు ఢిల్లీ క్యాపిటల్స్ 14 మ్యాచ్‌ల్లో 7 విజయాలతో ఆరో స్థానంతో సరిపెట్టుకుంది. పంజాబ్ కింగ్స్ 14 మ్యాచ్‌ల్లో 7 విజయాలు, ఒక మ్యాచ్ రద్దుతో 15 పాయింట్లతో ఐదో స్థానంలో నిలిచి తృటిలో ప్లే ఆఫ్స్ బెర్త్‌ను కోల్పోయింది. ఆర్సీబీ, గుజరాత్ టైటాన్స్, సన్‌రైజర్స్ హైదరాబాద్, రాజస్థాన్ రాయల్స్ టాప్-4లో నిలిచి ప్లే ఆఫ్స్‌కు అర్హత సాధించాయి.





## ఓడినా.. గర్వంగా ఉంది: అజింక్యా రహానే

ఐపీఎల్ 2026 సీజన్‌ను కోల్‌కతా నైట్‌రైడర్స్(కేకేఆర్) ఓటమితో ముగించింది. కోల్‌కతా వేదికగా ఆదివారం జరిగిన నామమాత్రపు మ్యాచ్‌లో సమష్టిగా రాణించిన ఢిల్లీ క్యాపిటల్స్ 40 పరుగుల తేడాతో కోల్‌కతా నైట్‌రైడర్స్(కేకేఆర్)ను చిత్తు చేసింది. అయితే ఈ సీజన్‌ను ఓటమితో ముగించినా తమ జట్టు ప్రదర్శన పట్ల గర్వంగా ఉందని కేకేఆర్ కెప్టెన్ అజింక్యా రహానే అన్నాడు.మ్యాచ్ అనంతరం మాట్లాడిన రహానే.. క్లిష్ట పరిస్థితుల నుంచి తమ జట్టు అద్భుతంగా పుంజుకుందని, ఆఖరి మ్యాచ్ వరకు ప్లే ఆఫ్స్ అవకాశాలను సజీవంగా ఉంచుకుందని తెలిపాడు. తన వ్యక్తిగత ప్రదర్శనపై కూడా సంతృప్తి వ్యక్తం చేశాడు.'నేను బాగానే బ్యాటింగ్ చేస్తున్నాను. నా వంతుగా అవకాశాలను ఉపయోగించుకోవడానికి ప్రయత్నించాను. ఒకటి మాత్రం ఖచ్చితంగా చెప్పాలనుకుంటున్నా.. ఈ సీజన్‌లో మేం ఆడిన విధానం చూసి ఎంతో గర్వపడుతున్నాను. మేం ఉన్న క్లిష్ట పరిస్థితి నుంచి.. లీగ్‌లో మా అవకాశాలను చివరి వరకు సజీవంగా ఉంచిన తీరు అద్భుతం. మైదానంలోకి వెళ్లి ప్రతి ఒక్కరూ పెట్టిన శ్రమ చూస్తే నాకు గర్వంగా అనిపిస్తోంది. అయితే, మేం ప్లేఆఫ్స్‌కు అర్హత సాధించలేకపోవడం చాలా నిరాశ కలిగించింది. ప్రస్తుతానికి, ఆటగాళ్లకు వారి ఇతర వ్యక్తిగత ప్రణాళికలు, కమిట్‌మెంట్స్ ఉన్నాయి. ఆ తర్వాత మేమంతా ఫోన్ కాల్ ద్వారా కనెక్ట్ అయ్యి దీనిపై చర్చలు జరుపుతాం. నా విషయానికి వస్తే.. కేవలం ఒక రెండు రోజులు విరామం తీసుకుంటాను. ఆ తర్వాత ముంబైలో జరిగే మా లోకల్ లీగ్ మ్యాచ్‌లు ఆడటానికి వెళ్తాను.'అని అజింక్యా రహానే చెప్పుకొచ్చాడు. ఈ టోర్నీలో తొలి 6 మ్యాచ్‌ల్లో కేకేఆర్ ఒక్క మ్యాచ్ గెలవలేదు. 5 మ్యాచ్‌ల్లో ఓడిపోగా.. ఒక మ్యాచ్ వర్షంతో రద్దయ్యింది. తదుపరి 8 మ్యాచ్‌ల్లో 6 విజయాలు సాధించింది. ఓవరాల్‌గా 14 మ్యాచ్‌ల్లో 6 విజయాలు, ఒక మ్యాచ్ రద్దుతో 13 పాయింట్స్ సాధించి పాయింట్స్ టేబుల్‌లో 7వ స్థానంతో నిలిచింది.

## రోహిత్ శర్మ వల్లే ఈ ఓటమి: హార్దిక్ పాండ్యా

రోహిత్ శర్మతో పాటు టాప్-4 బ్యాటర్ల వైఫల్యం తమ ఓటమిని శాసించిందని ముంబై ఇండియన్స్ కెప్టెన్ హార్దిక్ పాండ్యా అన్నాడు. బౌలింగ్‌లో 10-15 పరుగులు అదనంగా ఇచ్చినా.. ఛేదించాల్సిన లక్ష్యమేనని అభిప్రాయపడ్డాడు.ఐపీఎల్ 2026 సీజన్‌లో భాగంగా ఆదివారం రాజస్థాన్ రాయల్స్‌తో జరిగిన తమ ఆఖరి లీగ్ మ్యాచ్‌లో సమష్టిగా విఫలమైన ముంబై ఇండియన్స్ 30 పరుగుల తేడాతో ఓటమిపాలైంది. దాంతో ఈ సీజన్‌ను ఘోర పరాజయంతో ముగించింది. ఈ సీజన్‌లో ముంబై ఇండియన్స్ 14 మ్యాచ్‌ల్లో 4 విజయాలు మాత్రమే సాధించి 9వ స్థానంలో నిలిచింది.ఈ మ్యాచ్ అనంతరం మాట్లాడిన హార్దిక్ పాండ్యా.. పవర్ ప్లేలోనే చాలా వికెట్లు కోల్పోవడం విజయవకాశాలు దెబ్బతీసిందన్నాడు. 'బౌలింగ్‌లో మేం 10-15 పరుగులు అదనంగా ఇచ్చాం. ఈ రోజు వాతావరణం కూడా చాలా వేడిగా ఉంది. అయినప్పటికీ మా బౌలర్లు మంచి ప్రదర్శనే చేశారు. ఈ లక్ష్యం ఛేధించదగినదే. కానీ పవర్‌ప్లేలోనే మేం చాలా వికెట్లు కోల్పోయాం. దాంతో మ్యాచ్‌లో వెనుకబడి.. పుంజుకోవడానికే ప్రయత్నించాల్సి వచ్చింది.నేను బ్యాటింగ్‌కు వెళ్లినప్పుడు పిచ్ చాలా బాగుంది. బంతి బ్యాట్‌పైకి బాగా వచ్చింది. రెండు ఇన్నింగ్స్‌ల్లోనూ పిచ్ ఒకేలా ప్రవర్తించింది. బ్యాటింగ్‌కు అనుకూలంగా ఉన్న ఈ వికెట్‌పై మా బ్యాటర్లు మెరుగైన షాట్స్ ఆడాల్సింది.



## విల్ జాక్స్ కళ్లు చెదిరే ఫీల్డింగ్

ముంబై ఇండియన్స్ స్టార్ ఆల్‌రౌండర్ విల్ జాక్స్ కళ్లు చెదిరే ఫీల్డింగ్‌తో ఆకట్టుకున్నాడు. ఐపీఎల్ 2026 సీజన్‌లో భాగంగా రాజస్థాన్ రాయల్స్‌తో జరుగుతున్న మ్యాచ్‌లో బౌండరీ లైన్‌పై అద్భుతమైన ఫీల్డింగ్ విన్యాసంతో ఔరా అనిపించాడు. రాజస్థాన్ రాయల్స్ టీనేజ్ సెన్సేషన్ వైభవ్ సూర్యవంశీ కొట్టిన భారీ సిక్సర్‌ను సూపర్ మాన్‌లా గాల్లోకి ఎగిరి అడ్డుకున్నాడు. దాంతో సిక్సర్ కాస్త సింగిల్‌గా మారింది.ప్రస్తుతం ఇందుకు సంబంధించిన ఫొటోలు నెట్టింట వైరల్‌గా మారాయి. ఫ్యాన్స్ తమదైన శైలిలో కామెంట్ చేస్తున్నారు. 'ఒరెయ్ జాక్స్.. నువ్వు మనిషివా..? పక్షివా? పాపం బుడ్డోడు'అని కామెంట్ చేస్తున్నారు. దీపక్ చాహర్ వేసిన తొలి ఓవర్‌లో ఈ ఘటన చోటు చేసుకుంది. ఈ ఓవర్ మూడో బంతిని లాఫ్టెడ్ డ్రైవ్‌తో భారీ షాట్ ఆడగా.. బౌండరీ లైన్‌పై విల్ జాక్స్ అద్భుతంగా అడ్డుకున్నాడు. తన సూపర్ ఫీల్డింగ్‌తో 5 పరుగులను సేవ్ చేశాడు. ఈ సిక్సర్ సింగిల్‌గా మారడంతో వైభవ్ సూర్యవంశీ ఒత్తిడికి లోనయ్యాడు. వైభవ్‌కు స్ట్రైక్ ఎక్కువ రాకపోగా.. ఎదుర్కొన్న బంతులను బౌండరీకి తరలించలేకపోయాడు. చివరకు దీపక్ చాహర్ బౌలింగ్‌లోనే భారీ షాట్ ఆడే ప్రయత్నంలో క్యాచ్ ఔట్‌గా వెనుదిరిగాడు. వైభవ్ సూర్యవంశీ(4)తో పాటు యశస్వి జైస్వాల్(27), కెప్టెన్ రియాన్ పరాగ్(14) నిరాశపర్చడంతో రాజస్థాన్ రాయల్స్ 54 పరుగులకే మూడు వికెట్లు కోల్పోయి పీకల్లోతు కష్టాల్లో పడింది. ఆ తర్వాత వచ్చిన దసన్ షనక(29)తో ధ్రువ్ జురెల్(38) జట్టును ఆదుకునే ప్రయత్నం చేశారు. అయితే అనవసర పరుగుకు ప్రయత్నించి ఈ జోడీ మూల్యం చెల్లించుకుంది. దసన్ షనక రనౌట్‌గా వెనుదిరిగడంతో నాలుగో వికెట్‌కు నమోదైన 45 పరుగుల భాగస్వామ్యానికి తెరపడింది. ఆ తర్వాత ధ్రువ్ జురెల్(38), ఫెరిరా(18) కూడా ఔటవ్వడంతో రాజస్థాన్ మూమెంటమ్ కోల్పోయింది. కానీ జోఫ్రా ఆర్చర్, రవీంద్ర జడేజా దూకుడుగా ఆడి జట్టుకు పోరాడే లక్ష్యాన్ని అందించారు. దాంతో ఈ మ్యాచ్‌లో ముందుగా బ్యాటింగ్ చేసిన రాజస్థాన్ రాయల్స్ నిర్ణీత 20 ఓవర్లలో 8 వికెట్లకు 205 పరుగులు చేసింది.




# రిస్క్ లేనిదే రివార్డ్ రాదు..

జోఫ్రా ఆర్చర్‌ను ఏడో స్థానంలో బ్యాటింగ్‌కు పంపించడం, బౌలింగ్‌లో అతని కోటాను ముందుగానే పూర్తి చేయడం వంటి రిస్కీ నిర్ణయాలు తమను గెలిపించాయని రాజస్థాన్ రాయల్స్ కెప్టెన్ రియాన్ పరాగ్ అన్నాడు. మైదానంలో తన అంతరాత్మ ప్రకారమే నడుచుకుంటానని, తన కెప్టెన్సీ శైలినే ఇలా ఉంటుందని స్పష్టం చేశాడు.ఐపీఎల్ 2026 సీజన్‌లో భాగంగా వాంఖడే వేదికగా ఆదివారం జరిగిన తమ ఆఖరి లీగ్ మ్యాచ్‌లో రాజస్థాన్ రాయల్స్ 30 పరుగుల తేడాతో ముంబై ఇండియన్స్‌ను ఓడించింది. ఈ గెలుపుతో ప్లే ఆఫ్స్‌కు అర్హత సాధించింది. ఈ మ్యాచ్ అనంతరం మాట్లాడిన రియాన్ పరాగ్.. తాము ఎప్పుడో ప్లే ఆఫ్స్ చేరాల్సిందని, కానీ అనవసర తప్పిదాలతో ఆసల్యం చేశామని తెలిపాడు.'ఈ విజయం చాలా సంతోషాన్నిచ్చింది. ఎందుకంటే మా ప్రణాళికలు అనుకున్నట్లుగా సాగాయి. మేం ఈ మ్యాచ్ గెలిచి ప్లే ఆఫ్స్‌కు అర్హత సాధించాం. కానీ మేం ఇంకా మెరుగవ్వాల్సి విషయాలు చాలా ఉన్నాయి. క్రీజులో సెట్ అయిన బ్యాటర్ మరికొంత సమయం ఆడాలి. దూకుడుగా ఆడే బ్యాటర్ అవసరమవ్వడంతోనే జోఫ్రా ఆర్చర్‌ను ఏడో స్థానంలో బ్యాటింగ్‌కు పంపించాం. ఇలాంటి పిచ్‌పై ఇద్దరు ఆటగాళ్లు క్రీజులో ఉంటూ.. బంతికి ఒక పరుగు చొప్పున ఆడితే కుదరదు. అందుకే ఒకరు చొరవ తీసుకుని, మరొకరు రిస్క్ చేయాలని అనుకున్నాము. తద్వారా మరొకరు క్రీజులో ఎక్కువసేపు నిలబడటానికి వీలవుతుంది. ఈ బాధ్యతలను జోఫ్రా ఆర్చర్‌కు అప్పగించగా సమర్థవంతంగా నిర్వర్తించాడు. జడేజా భాయ్ ఎప్పటిలాగే ఎంతో నమ్మకమైన ఆటగాడు. చివరి ఓవర్లలో ఆయన కనీసం 10 బంతుల్లో 20 పరుగులు చేయగలని మాకు తెలుసు. అతను అదే చేశాడు.ఈ సీజన్‌లో నేను చాలా సాహసోపేతమైన నిర్ణయాలు తీసుకున్నాను. నా కెప్టెన్సీ శైలే ఇంత. నేను అస్సాం జట్టును కూడా ఇదే విధంగా నడిపిస్తాను. నేను తీసుకున్న నిర్ణయాలు ఏ మాత్రం జూదం కాదు. హార్దిక్ పాండ్యను ఔట్ చేయగల ఏకైక ఆటగాడు జోఫ్రా ఆర్చర్ మాత్రమే అని నేను భావించాను.. ఆ వ్యూహం ఈ రోజు బాగా పనిచేసింది. నా అంతరాత్మ ప్రకారమే నిర్ణయాలు తీసుకుంటాను. మా యువ బౌలర్లు బ్రిజేష్ శర్మ, యష్ రాజ్ పుంజా అద్భుతంగా బౌలింగ్ చేశారు. సాధారణంగా వీళ్లను నేను ఎక్కువగా పొగడను. ఎందుకంటే ఆ మాటలను వారు తలకెక్కించుకుంటారు. కానీ ఈ మ్యాచ్‌లో వారి ప్రదర్శనను కొనియాడాల్సిందే. బ్రిజేష్ గత కొన్ని మ్యాచ్‌ల్లో చివరి ఓవర్లలో కొంచెం ఎక్కువ పరుగులు ఇచ్చినప్పటికీ, ఈ రోజు బౌలింగ్ చేసిన విధానం అద్భుతం. అలాగే పుంజా.. ఒక నెట్ బౌలర్‌గా ప్రయాణాన్ని ప్రారంభించి, ఇప్పుడు ప్రధాన స్పిన్నర్‌గా ఎదిగిన తీరు ప్రశంసనీయం. వారు ఇదే ప్రదర్శనను ప్లేఆఫ్స్‌లో కూడా కొనసాగిస్తారని ఆశిస్తున్నాను. నిజం చెప్పాలంటే నేను ఫిట్‌గా లేను. కేవలం మానసిక దృఢత్వంతోనే ఈ మ్యాచ్ ఆడాను. ప్లే ఆఫ్స్ కూడా ఆడుతాను. జోఫ్రా ఆర్చర్ బాగానే ఉన్నాడు. అతను బండరాయిలా దృఢమైనవాడు. జడేజా భాయ్‌కి అక్కడక్కడా చిన్న చిన్న నొప్పులు ఉన్నాయి. కానీ అతడి దగ్గర కత్తి ఉంది. అతడొక యోధుడు.. ఖచ్చితంగా తిరిగి బలంగా వస్తాడు. నిజానికి మేం చాలా ముందే ప్లేఆఫ్స్‌కు అర్హత సాధించాల్సింది. కానీ కాస్త ఆలస్యం చేశాం. ఎన్నో అవకాశాలను వదిలేశాం. వరుసగా మూడు మ్యాచ్‌ల్లో నెమ్మదించిన తర్వాత ఇప్పుడిప్పుడే పుంజుకుంటున్నాం. మా తప్పులన్నింటి సరిదిద్దుకొని ప్లేఆఫ్స్‌లో మరింత మెరుగైన ప్రదర్శన చేస్తాం.'అని రియాన్ పరాగ్ చెప్పుకొచ్చాడు.



# 'పెద్ది' అందరి మనసుని తాకుతుంది

## మళ్ళీ మళ్ళీ చూడాలనిపించే సినిమా ఇది నా ఫిల్మ్ లైబ్రరీలో 'పెద్ది' నంబర్ వన్ సినిమాగా నిలుస్తుంది

## భోపాల్ 'పెద్ది కి ఆవాజ్' బిగ్గెస్ట్ మ్యూజికల్ ఈవెంట్ లో మెగా పవర్ స్టార్ రామ్ చరణ్

మెగా పవర్ స్టార్ రామ్ చరణ్ మోస్ట్ ఎవైటెడ్ యాక్షన్ డ్రామా 'పెద్ది' దేశవ్యాప్తంగా హ్యూజ్ బజ్ క్రియేట్ చేస్తోంది. ఈ చిత్రం ఇప్పటికే అద్భుతమైన గ్లింప్స్, రెండు చార్ట్ బస్టర్ పాటలు, పవర్ ఫుల్ థియేట్రికల్ ట్రైలర్‌తో ప్రేక్షకులను మెస్మరైజ్ చేస్తోంది. బుచ్చి బాబు సానా దర్శకత్వంలో మైత్రి మూవీ మేకర్స్, సుకుమార్ రైటింగ్స్ సమర్పణలో వృద్ధి సినిమాస్ బ్యానర్‌పై వెంకట సతీష్ కిలారు ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్నారు. పెద్ది జూన్ 4న ప్రపంచవ్యాప్తంగా ఘనంగా విడుదల కానుంది. జూన్ 3న ప్రత్యేక ప్రీమియర్‌లు ప్రదర్శించనున్నారు. ఈ చిత్రానికి ఏఆర్ రెహమాన్ సంగీతం అందించగా, ఈరోజు చిత్ర బృందం మూడవ సింగిల్ 'హల్లల్ల ల్లో' ని భోపాల్‌లో జరిగిన 'పెద్ది కి ఆవాజ్' బిగ్గెస్ట్ మ్యూజికల్ ఈవెంట్ లో లాంచ్ చేశారు. ఈ వేడుకలో ఏఆర్ రెహమాన్ ఆయన బృందం ప్రత్యక్షంగా ప్రదర్శించారు. భారీ సంఖ్యలో ప్రేక్షకులు హాజరైన ఈ వేడుక కనీవినీ ఎరుగని రీతిలో చాలా గ్రాండ్ గా జరిగింది. 'పెద్ది కి ఆవాజ్' ఈవెంట్‌లో మెగా పవర్ స్టార్ రామ్ చరణ్ మాట్లాడుతూ.. నమస్కార్ భోపాల్... మధ్యప్రదేశ్ ప్రజలందరికీ నా హృదయపూర్వక నమస్కారాలు. నా మనసులో మీ అందరికీ ప్రత్యేకమైన స్థానం ఉంది. 'పెద్ది' ప్రమోషన్స్‌ను భోపాల్ నుంచి ప్రారంభించడం నాకు చాలా




ఎమోషనల్‌గా అనిపిస్తోంది. మీ అందరికీ నా కృతజ్ఞతలు. 'పెద్ది' సినిమాను మేము ఎంతో మనసుపెట్టి తీశాం. ప్రతి భావోద్వేగం, ప్రతి కష్టం, ప్రతి క్షణాన్ని ఈ సినిమా కోసం అంకితం చేశాం. ఈ నగరం ఎంత అందంగా ఉందో, ఇక్కడి ప్రజల మనసులు అంతకంటే అందంగా ఉన్నాయి. జూన్ 4న మీ హృదయాల్లో మా సినిమాకు ఒక స్థానం కల్పించాలని కోరుకుంటున్నాను. తప్పకుండా థియేటర్లలో చూసి ఆదరించండి. రవికిషన్ గారు ఈ సినిమా గురించి ఎంతో గొప్పగా మాట్లాడారు. ఆయనకు నా ధన్యవాదాలు. 'పెద్ది' ఒక స్పోర్ట్స్ ఫిల్మ్ మాత్రమే కాదు. తన గుర్తింపు కోసం పోరాడే ఒక వ్యక్తి కథ. ఆ పోరాటం మీ హృదయాలను తాకుతుంది. మిమ్మల్ని ఆలోచింపజేస్తుంది, స్ఫూర్తిని ఇస్తుంది. సినిమా చూసిన తర్వాత మళ్లీ మళ్లీ చూడాలనిపించే అనుభూతిని కలిగిస్తుంది. ప్రతి ఒక్కరికీ స్ఫూర్తినిచ్చే సినిమా ఇది. ఈ సినిమా కోసం మేమంతా ఎంత కష్టపడి, ఎంత ప్రేమతో పనిచేశామో ఆ భావన ప్రేక్షకులందరికీ చేరుతుందనే నమ్మకం నాకు ఉంది. నా కెరీర్‌లో ఎన్నో సినిమాలు చేసినప్పటికీ, నా ఫిల్మ్ లైబ్రరీలో 'పెద్ది' నంబర్ వన్ సినిమాగా నిలుస్తుంది. మా నిర్మాత సతీష్ గారికి, దర్శకుడు బుచ్చిబాబు గారికి, నా సహనటులు జాన్వీ కపూర్, దివ్యేందు, రవికిషన్ గారికి హృదయపూర్వక ధన్యవాదాలు. మా సినిమాకు అతి పెద్ద బలంగా నిలిచిన ఏఆర్ రెహమాన్ గారికి ప్రత్యేక కృతజ్ఞతలు. అలాగే మా టెక్నీషియన్స్ అందరికీ పేరుపేరునా ధన్యవాదాలు. ఈ కార్యక్రమానికి సహకరించిన భోపాల్ ప్రజలకు, పోలీసు శాఖకు, గౌరవ మంత్రి గారికి, అలాగే ముఖ్యమంత్రి గారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. భోపాల్... నేను మళ్లీ వస్తాను. 'పెద్ది' సక్సెస్ టూర్ కూడా ఇక్కడే జరుపుకుంటాం. మీరు 'ఆర్ఆర్ఆర్' చిత్రానికి ఎంత ప్రేమ చూపించారో, అదే ప్రేమను 'పెద్ది'కి కూడా అందిస్తారని ఆశిస్తున్నాను. అందరికీ ధన్యవాదాలు. భారత్ మాతాకీ జై. జాన్వీ కపూర్ మాట్లాడుతూ.. భోపాల్ ప్రజలందరికీ నమస్కారం. మీ అందరినీ కలవడం చాలా ఆనందంగా ఉంది. 'పెద్ది'లో చాలా గొప్ప సందేశం ఉంది. ఈ చిత్రంలో రామ్ చరణ్ గారితో కలిసి నటించే అవకాశం రావడం నా అదృష్టంగా, గౌరవంగా భావిస్తున్నాను. మనందరం రామ్ చరణ్ గారి అభిమానులమే. ఈ సినిమా కోసం ఆయన చూపించిన అంకితభావం, నిజాయితీ, కష్టపడి పనిచేసిన తీరు నిజంగా స్ఫూర్తిదాయకం. ప్రతి పాత్రను ఎంత నిబద్ధతతో చేస్తారో ఈ సినిమాలో కూడా అదే స్థాయిలో అద్భుతమైన పెర్ఫార్మెన్స్ ఇచ్చారు. ఏఆర్ రెహమాన్ గారు వంటి ప్రపంచ స్థాయి సంగీత దర్శకుడితో కలిసి పనిచేయడం చాలా ప్రత్యేకమైన అనుభూతి. ఆయన సంగీతం ఈ సినిమాకు మరింత ప్రాణం పోసింది. అలాగే బుచ్చిబాబు గారికి థాంక్ యూ. ఆయన విజన్ ఈ సినిమాను మరో స్థాయికి తీసుకెళ్లింది. 'పెద్ది' ఒక అద్భుతమైన సినిమా. జూన్ 4న మనమంతా థియేటర్లలో కలుద్దాం. ఏఆర్ రెహమాన్ మాట్లాడుతూ.. భోపాల్ ప్రజలందరికీ నమస్కారం. మీ అందరి సమక్షంలో ఈ ప్రదర్శన ఇవ్వడం చాలా ఆనందంగా ఉంది. తెలుగు సినీ పరిశ్రమ దేశమంతటా ప్రేక్షకులను అలరిస్తుండటం గర్వంగా అనిపిస్తోంది. నేను సంగీతం అందించిన ఎన్నో చిత్రాలు తెలుగు డబ్ గా విడుదలయ్యాయి. తెలుగు ప్రేక్షకులు ఎప్పుడూ నాపై అపారమైన ప్రేమ, ఆదరణ చూపించారు. చాలా కాలంగా నేరుగా ఒక తెలుగు సినిమాకు సంగీతం అందించాలని అనుకుంటున్నాను. 'పెద్ది' రూపంలో ఆ అవకాశం రావడం ఆనందంగా ఉంది. బుచ్చిబాబు గారు ఈ కథను చెప్పినప్పుడు ఈ కథ, ఆయనలోని ప్యాషన్ నన్ను ఎంతో ఆకట్టుకుంది. ఇప్పటికే విడుదలైన పాటలన్నింటికీ ప్రేక్షకుల నుంచి అద్భుతమైన స్పందన రావడం సంతోషంగా ఉంది. రామ్ చరణ్ గారు తన పెర్ఫార్మెన్స్, డ్యాన్స్‌తో నా పాటలను మరో స్థాయికి తీసుకెళ్లారు. ఆయన ప్రతి మూమెంట్ వైరల్ అయింది. అలాగే జాన్వీ కపూర్ కూడా ఎంతో చక్కగా పెర్ఫార్మ్ చేశారు. ఈ ప్రేమాభిమానాలకు మీ అందరికీ హృదయపూర్వక ధన్యవాదాలు.



## #DQ41, #SLV10 కీలక షెడ్యూల్ పూర్తి- ఆకట్టుకునే వర్కింగ్ స్టిల్స్ రిలీజ్

వర్సటైల్ స్టార్ దుల్కర్ సల్మాన్ ప్రస్తుతం తన 41వ చిత్రం #DQ41 షూటింగ్‌లో బిజీగా ఉన్నారు. రవి నెలకుడితి దర్శకత్వంలో సక్సెస్ ఫుల్ నిర్మాత సుధాకర్ చెరుకూరి తన ప్రతిష్టాత్మక ఎస్ఎల్‌వీ సినిమాస్ బ్యానర్‌పై నిర్మిస్తున్నారు. బ్యానర్ నుంచి వస్తున్న 10వ చిత్రం #SLV10గా రూపొందుతున్న ఈ మూవీపై ఇప్పటికే మంచి అంచనాలు నెలకొన్నాయి. దుల్కర్ సరసన పూజా హెగ్డే కథానాయికగా నటిస్తుండగా, అద్భుతమైన భావోద్వేగాలతో కూడిన అందమైన ప్రేమకథగా ఈ చిత్రం తెరకెక్కుతోంది. తాజాగా చిత్ర బృందం మంచుతో కప్పుకున్న అద్భుతమైన ప్రకృతి మధ్య కీలక షెడ్యూల్‌ను పూర్తి చేసింది. సెట్స్ నుంచి విడుదలైన ఫోటోలు అభిమానులను ఆకట్టుకుంటున్నాయి. వింటర్ అవుట్ ఫిట్స్ లో దుల్కర్ ఆకట్టుకున్నారు, పూజా హెగ్డే కూడా తన అందమైన ప్రెజెన్స్‌తో ప్రత్యేకంగా కనిపించారు. ఈ ఫోటోలు షూటింగ్ సమయంలోని రియల్ మూమెంట్స్ ని ప్రజెంట్ చేస్తున్నాయి. ఒక ఫోటోలో వర్షపు జల్లుల మధ్య గొడుగుల కింద దుల్కర్, పూజా కలిసి నవ్వులు పంచుకుంటూ కనిపిస్తే, మరో ఫోటోలో బ్యాక్‌ప్యాక్స్, తాడుపై వంతెన, పర్వత ప్రాంత ప్రార్థనా జెండాల మధ్య ట్రావెల్ మూవీ ఫీల్‌ను తీసుకొచ్చేలా ఉంది. మరో ఫోటోలో అడవుల మధ్య ఉన్న ఆలయం ముందు మొత్తం చిత్ర బృందం కలిసి కనిపించింది. దుల్కర్, పూజా కలిసి నటిస్తున్న తొలి చిత్రమిది. వారి మధ్య కనిపిస్తున్న సహజమైన కెమిస్ట్రీ ఆకట్టుకుంటుంది, ఈ చిత్రానికి అనయ్ ఓం గోస్వామి సినిమాటోగ్రఫీ అందిస్తుండగా, జీవీ ప్రకాష్ కుమార్ సంగీతం సమకూరుస్తున్నారు. అవినాష్ కొల్లా ప్రొడక్షన్ డిజైన్ బాధ్యతలు నిర్వహిస్తున్నారు. భారీ స్థాయిలో రూపొందుతున్న ఈ చిత్రం తెలుగు, హిందీ, తమిళ, కన్నడ, మలయాళ భాషల్లో పాన్ ఇండియా స్థాయిలో ప్రేక్షకుల ముందుకు రానుంది.

## 'పురుష:' మూవీని చూసిన ప్రతీ ఒక్కరూ అభినందిస్తున్నారు..

పవన్ కళ్యాణ్ బత్తుల హీరోగా కళ్యాణ్ ప్రొడక్షన్స్ బ్యానర్ మీద బత్తుల సరస్వతి సమర్పణలో బత్తుల కోటేశ్వరరావు నిర్మించిన చిత్రం 'పురుష:' ఈ సినిమాకి వీరు వులవల దర్శకత్వం వహించారు. ఈ చిత్రంలో పవన్ కళ్యాణ్, సప్తగిరి, కసిరెడ్డి రాజ్ కుమార్, రాయంచ కొక్కుర, విషిక, హాసిని సుధీర్ ముఖ్య పాత్రలను పోషించారు. ఈ సినిమాను మే 22న రిలీజ్ చేశారు. ప్రస్తుతం ఈ చిత్రం మంచి మౌత్ టాక్‌తో దూసుకుపోతోంది. ఈ క్రమంలో ఆదరిస్తున్న ప్రేక్షకులకు థాంక్స్ చెప్పేందుకు చిత్రయూనిట్ శనివారం నాడు థాంక్స్ మీట్‌ను నిర్వహించింది. ఈ కార్యక్రమంలో.. పవన్ కళ్యాణ్ బత్తుల మాట్లాడుతూ .. ''పురుష:' సినిమాని సపోర్ట్ చేసిన మీడియా వారికి థాంక్స్. నేను సత్యానంద్ మాస్టర్ గారి దగ్గర శిక్షణ తీసుకున్నాను. ఈ విషయాన్ని ప్రీ రిలీజ్ ఈవెంట్‌లో చెప్పలేదు. ఒక వేళ నా నేను బాగా నటించకపోతే మీ పేరుకి ఎఫెక్ట్ అవుతుందని



అనుకున్నాను. ఈ రోజు నా నటనకు మంచి పేరు వస్తోంది. అందుకే ఈ రోజు నేను సత్యానంద్ మాస్టర్ గారి శిష్యుడిని అని గర్వంగా చెప్పుకుంటున్నాను. ఇదంతా వీరు గారి వల్లే సాధ్యమైంది. ప్రీమియర్ల నుంచీ మా సినిమాకి మంచి టాక్ వచ్చింది. మూవీని చూసిన ప్రతీ ఒక్కరూ అభినందిస్తున్నారు. సప్తగిరి అన్న, కసిరెడ్డి అన్న నాకు ఈ ప్రయాణంలో తోడుగా నిలిచారు. రాయంచ, విషిక, హాసిని ఇలా అందరూ నాకు సపోర్ట్ ఇచ్చారు. సతీష్ గారు నన్ను చాలా డిఫరెంట్‌గా చూపించారు. శ్రవణ్ గారు మంచి పాటలు, బీజీఎం ఇచ్చారు. చిత్రంలో నటించిన ప్రతీ ఒక్క ఆర్టిస్ట్‌కి థాంక్స్. మూవీని చూసి నాలోని ప్లస్, మైనస్‌లు చెప్పండి. మైనస్‌లు చెబితే వాటిని నేను అధిగమించేందుకు ప్రయత్నిస్తాను. మా సినిమాని చూసి ఆదరిస్తున్న ప్రేక్షకులకు థాంక్స్. ఇంకా చూడనివారు మా మూవీని చూసి సపోర్ట్ చేస్తారని, మా కష్టాన్ని ఎంకరేజ్ చేస్తారని ఆశిస్తున్నాను' అని అన్నారు. నిర్మాత బత్తుల కోటేశ్వరరావు మాట్లాడుతూ .. ''పురుష:' సినిమాను ఇంతటి స్థాయికి తీసుకు వెళ్లిన మీడియాకి థాంక్స్. ముగ్గురు హీరోయిన్లు చక్కగా నటించారు. వీరు ఈ మూవీని అద్భుతంగా తెరకెక్కించారు. కెమెరామెన్ సతీష్ గారు మంచి వ్యక్తి. సప్తగిరి గారు, కసిరెడ్డి గారు అద్భుతంగా నటించారు. పవన్ కళ్యాణ్ బత్తులని హీరోగా పెట్టి సినిమా తీస్తామని నా కంటే కోటేశ్వరులు ఫోన్ చేసి చెప్పారు. నేనే ఇంకో రెండు చిత్రాలు చేస్తానని వారికి చెప్పాను. ఎక్కడా కొత్త అబ్బాయిలా అనిపించలేదు. మా అబ్బాయి యాక్టింగ్ నాకు నచ్చింది. దర్శకుడు వీరు వులవల మాట్లాడుతూ .. ''పురుష:' చిత్రాన్ని ఇంతలా సపోర్ట్ చేస్తున్న మీడియాకి థాంక్స్. బత్తుల కోటేశ్వరరావు గారి వల్లే ఈ ప్రాజెక్ట్ మొదలై ఇక్కడి వరకు వచ్చింది. ఎక్కడా కాంప్రమైజ్ కాకుండా సినిమాని నిర్మించారు. సోదరి సరస్వతి గారి సహకారం ఎప్పటికీ మర్చిపోలేను. రాయంచ, విషిక, హాసిని ఇలా హీరోయిన్లంతా అద్భుతంగా నటించారు. సప్తగిరి గారు, కసిరెడ్డి గారు ఎంతో సపోర్ట్ చేశారు. పవన్ కళ్యాణ్ ఈ మూవీకి ఓ పిల్లర్‌లా నిలబడ్డాడు. రెండు నెలలు వర్క్ షాప్ చేశాడు. ప్రతీ ఒక్క సీన్‌ను ఎన్నో సార్లు ప్రాక్టీస్ చేశాడు. అందుకే ఆడియెన్స్‌కి ఎక్కడా కూడా కొత్త కుర్రాడిలా అనిపించడు.

## అందరి కో ఆర్డినేషన్‌తో "మేము 'కాప్'లం" సిరీస్‌ను కేవలం 17 రోజుల్లోనే షూట్ పూర్తి చేశాం

### సినిమాటోగ్రాఫర్ కిషోర్ బోయిడాపు

ప్రస్తుతం ఈ సిరీస్ జీ5లో స్ట్రీమింగ్ అవుతోంది. ఈ సిరీస్‌ను కేవలం 17 రోజుల్లోనే తెరకెక్కించటంలో కీలక పాత్రను పోషించిన కిషోర్ బోయిడాపు తన సినీ ప్రయాణం, ఎదురైన సవాళ్లు, సిరీస్‌కి సంబంధించిన ఎన్నో విశేషాల్ని పంచుకున్నారు. ఆయన ఏం చెప్పారంటే...

**దర్శకుడు ఆలోచనను వెండితెరపై అద్భుతంగా ఆవిష్కరించే బ్రహ్మ సినిమాటోగ్రాఫర్. అంతే కాదు.. నిర్మాత పెట్టే బడ్జెట్ వేల్యూని కూడా పదింతలు చేసి చూపించే మాయాజాలీకుడు కూడా. సినిమాకు తండ్రి నిర్మాత.. తల్లి దర్శకుడైతే.. సినిమా స్టార్టింగ్ నుంచి ఎండింగ్ వరకు భుజం కాచే పెద్ద కొడుకు సినిమాటోగ్రాఫర్ అని అనటంలో సందేహం లేదు. ఇలాంటి కీలక శాఖలో తనదైన ప్రతిభను చూపిస్తున్నారు కిషోర్ బోయిడాపు. కెమెరా డిపార్ట్‌మెంట్‌లో చిన్న స్థాయి నుంచి తన ప్రయాణాన్ని ప్రారంభించిన ఈయన.. తెలుగు సినిమాలతో పాటు బాలీవుడ్, హాలీవుడ్ సినిమాల్లోనూ వర్క్ చేసి తనేంటో ప్రూవ్ చేసుకున్నారు. తాజాగా ఈయన ..నాగబాబు ప్రధాన పాత్రలో ప్రదీప్ మద్దాలి తెరకెక్కించిన సిరీస్ "మేము కాప్'లం" సిరీస్‌తో మన ముందుకు వచ్చి అందరి ప్రశంసలు అందుకుంటున్నారు.**

#### నేపథ్యం..

నా పూర్తి పేరు దుర్గ కిషోర్ కుమార్. మా ఫ్యామిలీ అంతా ఇండస్ట్రీలోనే ఉండటంతో సహజంగానే నాకు ఇంట్రెస్ట్ ఏర్పడి ఉంది. మా నాన్న గారు మమ్మల్ని ఫోటో తీసి.. ఆ ఫోటోలతోనే కథ చెప్పేవారు. అక్కడే నాకు ఈ ఫీల్డ్‌లోకి రావాలన్న ఇంట్రెస్ట్ వచ్చింది. అలా నాకు కెమెరా మీద చిన్నప్పటి నుంచే ఆసక్తి ఏర్పడింది.

#### సినీ ప్రయాణం..

2002లో రవి ప్రసాద్ యూనిట్‌లో కెమెరా అసిస్టెంట్‌గా కెరీర్ స్టార్ట్ చేశా. ఓ నాలుగేళ్ల తరువాత ముంబైకి వెళ్లాను. అక్కడ మొదటి ప్రాజెక్ట్‌గా 'స్లమ్ డాగ్ మిలియనీర్'కి కెమెరా డిపార్ట్మెంట్‌లో పని చేశాను. ఆ తరువాత ఇంగ్లీష్ సినిమాలకి కూడా వర్క్ చేశాను. 'మిషన్ ఇంపాజిబుల్ 4' వంటి 15 హాలీవుడ్ చిత్రాలకు కూడా పని చేసిన అనుభవం ఉంది. 2012లో 'బాయ మీట్స్ గర్ల్' అనే సినిమాకి డీఓపీగా పని చేశా. అలా చేస్తున్న టైంలో 2015 లో అనిల్ మెహతా జర్నీ స్టార్ట్ అయ్యింది. ఆ జర్నీ 'ఏ దిల్ హై ముష్కిల్' సినిమా నుంచి ప్రారంభమై, 'జెర్సీ' సినిమా వరకు కొనసాగింది. ఈ ప్రయాణంలో మధ్యలో మరో పది సినిమాల్లో కూడా వర్క్ చేసే అవకాశం వచ్చింది. సార్‌తో కలిసి వన్ ఆఫ్ ది మెయిన్ అసిస్టెంట్‌గా పని చేయడం నా కెరీర్‌లో ఎంతో ఆనందాన్ని, మంచి అనుభవాన్ని ఇచ్చింది. ఆయన దగ్గర నేర్చుకున్న ప్రతి విషయం నా సినిమాటోగ్రఫీ జర్నీలో ఎంతో ఉపయోగపడింది. ఈ జర్నీలో నేర్చుకున్న ప్రతి విషయం నాకు చాలా విలువైనది. థ్యాంక్స్ టు అనిల్ మెహతా గారు. కోవిడ్ తర్వాత నాకు మై నేమ్ శృతి,105 మినిట్స్ వంటి సినిమాల్లో అవకాశం వచ్చినప్పుడు, నేను సార్‌తో మాట్లాడాను. అప్పుడాయాన.."వెళ్లి నీ సొంతంగా వర్క్ స్టార్ట్ చేయి" అంటూ ఎంతో ప్రోత్సాహం ఇచ్చారు. అలా మళ్లీ నేను కెమెరామెన్‌గా నా ప్రయాణాన్ని కొత్తగా ప్రారంభించాను.

#### సవాలుతో కూడుకున్నది..

సింగిల్ షాట్‌లో సినిమా తీయడం అనేది సవాల్‌తో కూడుకున్న పని. హన్సిక గారితో చేసిన '105' సింగిల్ కారెక్టర్‌తో, సింగిల్ షాట్‌తోనే మూవీని చేశాం. ఇందులో ఉన్న శ్రమ ఆడియెన్స్‌కి అవసరం లేదు. ప్రేక్షకులకు సినిమా నచ్చిందా? లేదా? అన్నదే ముఖ్యం. కానీ సింగిల్ షాట్‌లో సినిమా తీయడం అనే దానికి వెనుకున్న కష్టం గురించి ఎవ్వరికీ తెలీదు. ఏ ఒక్క చోట మిస్టేక్ జరిగినా.. మళ్లీ మొత్తం మొదటి నుంచి చేయాల్సి వస్తుంది.

#### ఫిల్మ్ నుంచి డిజిటల్..

ఒకప్పుడు ఫిల్మ్‌తో షూట్ చేసేవారు. ఇప్పుడంతా డిజిటల్‌లోకి మారింది. ఇప్పుడు ఎన్ని టేకులు అయినా తీసుకుంటున్నాం. ఒకప్పుడు లెంగ్త్‌ని చూస్తూ చిత్రీకరించేవారు. ఇప్పుడు అలాంటి లిమిటేషన్స్ ఏమీ లేవు. లెన్స్ గురించి అందరూ ఇప్పుడు ఎక్కువగా రీసెర్చ్ చేస్తున్నారు. మన కథ, బడ్జెట్‌లకు తగ్గట్టుగా లెన్స్‌ను సెలెక్ట్ చేసుకుంటాం. ప్రతీ ఒక్క లెన్స్‌ని రీసెర్చ్ చేసి.. కరెక్ట్ లెన్స్‌ని సెలెక్ట్ చేసుకోవడమే పెద్ద టాస్క్. నేను ఎక్కువగా కుక్ లెన్స్‌ని వాడతాను. షణ్ముఖ్ హీరోగా రానున్న 'ప్రేమకు నమస్కారం' మూవీకి కుక్ 7 లెన్స్‌ని వాడాను.

#### వారినే ఫాలో అవుతా..

సినిమాటోగ్రఫీలో ఒక్కొక్కరిది ఒక్కో స్టైల్. రవి వర్మన్ గారు, అనిల్ మెహతా గారు, సుదీప్ చటర్జీ గారిని నేను ఎక్కువగా ఫాలో



అవుతుంటాను. ఇదే చేయాలి అనే రూల్ అనేది ఉండదు. ఆ రోజు సీన్, ఆ రోజు పరిస్థితులను బట్టి మాట్ చేయాల్సి వస్తుంది. ఒత్తిడిలో కూడా కొన్ని సార్లు ఇంప్రూవ్ చేసే స్కోప్ ఉన్నా వదిలేయాల్సి వస్తుంది. మనకున్న టైమ్‌లో ఎంత బెస్ట్ ఇవ్వచ్చో అదే ముఖ్యం.

#### హాలీవుడ్‌కి, మనకి తేడా అదే..

హాలీవుడ్ సినిమాల్లో కలర్ టోన్ ఎక్కువగా నేచురల్, సాఫ్ట్, మరియు సినిమాటిక్‌గా ఉంటుంది. వాళ్లు రియలిస్టిక్ లైటింగ్, కంట్రోల్డ్ కలరింగ్ ఉపయోగిస్తారు. ఇండియన్ సినిమాల్లో మాత్రం వైబ్రంట్ కలర్స్, రిచ్ స్కిన్ టోన్స్, ఎమోషనల్ లైటింగ్ ఎక్కువగా కనిపిస్తాయి. ఎందుకంటే మన కల్చర్ ఫెస్టివల్స్, కాస్ట్యూమ్స్, వాతావరణం, ఎమోషన్స్ ఇలా అన్నింటినీ బేస్ చేసుకుని చూస్తే మన స్టోరీ టెల్లింగ్‌తో అవన్నీ కనెక్టింగ్‌గా ఉంటాయి. అందుకనే మన సినిమాల్లో కలర్స్‌కు చాలా ప్రాముఖ్యం ఉంటుంది. హాలీవుడ్ సినిమాలు ఏస్, రా, హెచ్‌డిఆర్ వంటి అడ్వాన్స్ కలర్ వర్క్ ఫ్లోలను ఉపయోగిస్తాయి. ఇప్పుడు మన సినిమా కూడా అదే పంథాలో ముందుకు వెళుతుంది. ముఖ్యంగా ఓటీటీ ప్రాజెక్ట్స్‌లో. సింపుల్‌గా చెప్పాలంటే హాలీవుడ్ కలర్స్‌ను రియలిస్టిక్‌గా చూపిస్తుంది. ఇండియన్ సినిమా కలర్‌ను ఎమోషనల్‌గా, కల్చరల్లీ రిచ్‌గా చూపిస్తుంది.

హాలీవుడ్‌లో వాడే కలర్ టోన్ వేరు. మన కథలు వేరు, మన కల్చర్ వేరు, మన చుట్టు పక్కల ఉండే వారి కలర్స్ వేరు.. మనకు ఆ టోన్‌లో తీస్తే.. ఇక్కడి వరకు అంతగా నచ్చక పోవచ్చు. ఆ డిప్రెస్డ్ ఫీల్‌లో సినిమా తీయడం ఎందుకు. వాళ్లు,మనం సేమ్ లెన్స్ వాడతాం. కాకపోతే డీఐకి వాళ్లు ఎక్కువ టైం తీసుకుంటారు. ఇక్కడ మనకు అంత టైం ఉండదు. నాలుగైదు, లేయర్స్ చేసే వరకు సమయం అయిపోతుంది. అక్కడ స్కై బ్రైట్‌గా ఉంటే.. వీఎఫ్ఎక్స్ చేసుకుంటారు.

#### ★ 17 రోజుల్లోనే షూట్..★

"మేము కాప్'లం" మొత్తం షూటింగ్‌ను కేవలం 17 రోజుల్లో పూర్తి చేశాం. మంచి ప్రీ-ప్రొడక్షన్ ప్లానింగ్ వల్ల, అలాగే ప్రతి డిపార్ట్‌మెంట్ ఎంతో కష్టపడి పనిచేసినందు వల్లే అది సాధ్యమైంది. ప్లానింగ్ నుంచి ఎగ్జిక్యూషన్ వరకు అందరూ తమ బెస్ట్ ఇచ్చి సజావుగా పూర్తయ్యేలా సపోర్ట్ చేశారు. ఈ ప్రయాణంలో ఎప్పుడూ క్లారిటీతో, సపోర్ట్‌తో ముందుండిన డైరెక్టర్ ప్రదీప్ గారికి ప్రత్యేక ధన్యవాదాలు. మా మీద నమ్మకం ఉంచి ఈ ప్రాజెక్ట్‌కు అండగా నిలిచిన ప్రొడ్యూసర్ బీవీఎస్ రవి గారికి, అలాగే మొత్తం ప్రొడక్షన్ టీంకి హృదయపూర్వక కృతజ్ఞతలు. అలాగే నాగబాబు గారు, శ్రీను గారు, రవి గారు మరియు మొత్తం నటీనటులు, టెక్నీషియన్స్ అందరికీ ప్రత్యేక ధన్యవాదాలు. అందరి సహకారం, టీమ్‌వర్క్ వల్ల షూట్‌ను సమయానికి విజయవంతంగా పూర్తి చేయగలిగాం. రెక్కీ చేస్తున్న టైంలోనే ఏ సీన్‌ని ఎలా తీయాలి.. ఎంతలో తీయాలి.. అనే దాన్ని నేను, ప్రదీప్ కలిసి డిస్కస్ చేసుకున్నాం. మేం ఆఫీస్‌లోనే ఎక్కువగా చర్చించుకున్నాం. ప్రీ ప్రొడక్షన్‌లోనే మేం ఓ క్లారిటీతో ఉన్నాం. అలా కో ఆర్డినేషన్‌తోనే సిరీస్‌ని అనుకున్న ముందుగానే ఫినిష్ చేశాం.

#### దర్శకత్వ ఆలోచనలు..

కెమెరామెన్ టు డైరెక్టర్ అనేది అంత సులభమైన పని కాదు. డైరెక్షన్ అనేది చాలా రెస్పాన్సిబుల్ జాబ్. చాలా ఒత్తిడిని ఎదుర్కోవాల్సి ఉంటుంది. నాక్కూడా కొన్ని ఆలోచనలున్నాయి. కానీ ఇప్పట్లో మాత్రం అటు సైడ్ వెళ్లను. ప్రస్తుతం నేను ఏఐ టెక్నాలజీని నేర్చుకునే ప్రయత్నం చేస్తున్నాను.

#### ప్రస్తుతం చేస్తున్న ప్రాజెక్ట్‌లు..

'ప్రేమకు నమస్కారం' రిలీజ్‌కు రెడీగా ఉంది. షణ్ముక్, శివాజీగారు, భూమికగారు ఇందులో నటించారు. అలాగే రాజీవ్ కనకాలగారు ప్రధాన పాత్రలో 'మన డాక్టర్ బాబు' అనే మరో మూవీ పోస్ట్ ప్రొడక్షన్ కార్యక్రమాలను పూర్తి చేసుకుంటోంది. మరికొన్ని రెండు, మూడు సినిమాలు డిస్కషన్ స్టేజ్‌లో ఉన్నాయి.

Published ,printed and owend by Sudheer Kumar Katepally printed at Sree sesha Sai enterprises , plot no .98/part 1,co-operative industrial estate phase-II, Gandhi nagar Hyderabad,Medchal Malkajgiri , Telangana-500037. Published at 6-3-553,Flat no .G2, CLassic Court Ane A, opp:NKM Grand hotel, Erramanzil Colony, Somajiguda, Hyderabad, Telangana-500082.Editor : Sudheer kumar katepally ph: 9000657700 PRGI NO: TGTEL/A2380